


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 20-12-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 97 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## తెలుగు భాష గొప్పది

### రాష్ట్రపతి కోవింద్



హైదరాబాద్: ప్రపంచ తెలుగు మహాసభల్లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తెలుగుపై ప్రశంసలు గుప్పించారు. దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి కోవింద్.. ఈ సభలు నిర్వహించడంపై తరువాయి 2లో

## పార్లమెంటును కుదిపేసిన

# మోదీ వ్యాఖ్యలు



- లోక్‌సభలో రచ్చరచ్చ!
- మన్మోహన్‌కు మోదీ క్షమాపణ చెప్పాలి
- లోక్‌సభను స్తంభిపజేస్తాం
- కాంగ్రెస్ ఎంపీల ఉద్రిక్తత

న్యూఢిల్లీ: గుజరాత్ ఎన్నికల ప్రచారం సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌పై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు పార్లమెంటును కుదిపేశాయి. ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తు విపక్షాలు ప్రత్యేకించి కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభను స్తంభింపచేశారు. ఇవాళ ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభం కాగానే కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే ఈ విషయాన్ని లేవనెత్తారు. అయితే ప్రశ్నోత్తరాల సమయంలో దీనిపై చర్చించేందుకు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ ఎంపీలంతా వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన చేపట్టారు. ప్రధానమంత్రి క్షమాపణ చెప్పాలి... ప్రధానమంత్రి సభకు రావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. కాగా ప్రధాని మోదీ దక్షిణాది రాష్ట్రాల్లోని ఓఖి తుపాను బాధితులను పరామర్శించేందుకు వెళ్లడంతో లోక్‌సభకు హాజరుకాలేదు. అయితే స్పీకర్ ఓ వైపు పేరు చెప్పకుండా కాంగ్రెస్ ఎంపీలను శాంతింపచేస్తూనే మరోవైపు ప్రశ్నోత్తరాలను కొనసాగించే ప్రయత్నం చేశారు. స్పీకర్ స్థానంలో ఉన్నవారు ఏదైనా సభ్యుడిని పేరుపెట్టి పిలిస్తే సాధారణంగా సదరు సభ్యులపై తరువాయి 2లో

## హిమాచల్ సీఎం వీర్రభదసింగ్ రాజీనామా



సిమ్లా: హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్ర సింగ్ మంగళ వారం తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం వెలువడిన హిమాచల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన తన రాజీనామా తరువాయి 2లో

## సహాయక చర్యలందుతున్నాయా?

- ఓఖీ తుపాను బాధితులకు మోదీ పరామర్శ
- మత్స్యకారులు, రైతులతో మాటామంతీ
- ప్రభావిత ప్రాంతాల్లో మోదీ సుడిగాలి పర్యటన



లక్షద్వీప్: ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ఓఖీ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం రాత్రే మంగుళూరు చేరుకున్న మోదీ మంగళవారం ఉదయాన్నే లక్షద్వీప్‌లోని కవరత్తికి వెళ్లారు. అక్కడ ఆయనకు పాఠశాల విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఓఖీ తుపాను బాధితులను కలుసుకొని అక్కడ జరుగుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ఉన్నతాధికారులతో సమావేశమై పరిస్థితి గురించి అడిగి తెలుసు తరువాయి 2లో

## తెలుగు భాషను బతికించుకోవాలి

- ప్రతీ ఏటా తెలుగు మహాసభలు
- తెలుగు మహాసభలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు
- ఈ గడ్డ మీద చదవాలంటే తెలుగు తప్పనిసరి
- జనవరి మొదటివారంలో తెలుగు భాషాభివృద్ధికి ప్రకటనలు
- సీఎం కేసీఆర్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ తెలుగు మహాసభలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గౌరవంగా తెలుగు మహాసభలు నిర్వహించుకొని ప్రపంచానికి చాటిచెప్పామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో రెండు రోజుల పాటు వైభవంగా తెలంగాణ తెలుగు మహాసభలు నిర్వహించబడుతాయని సీఎం ప్రకటించారు. తెలుగు మహాసభల ముగింపు వేడులకు హాజరైన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు రాష్ట్ర ప్రజల తరపున సీఎం ధన్యవాదాలు తెలిపారు.

తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలుగు మహాసభలను సుసంపన్నం చేసినందుకు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సభలు విజయవంతమైనందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. 1974లో డిగ్రీ విద్యార్థిగా ఇదే స్టేడియంలో ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరై తిలకించాను అని సీఎం గుర్తు చేశారు. తెలుగు మహాసభలు గొప్పగా నిర్వహించుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.


తెలుగు భాషను బతికించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాషను బతికించుకునేందుకు నిబద్ధతతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. ప్రతీ ఏటా రెండు రోజుల పాటు డిసెంబర్ నెలలో తెలంగాణ తెలుగు మహాసభలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు తెలుగు భాషను తప్పనిసరి చేయాలన్న నిబంధనను అమలు చేస్తామని ఉద్ఘాటించారు. ఈ గడ్డ మీద చదువుకోవాలంటే తెలుగు తప్పనిసరిగా నేర్చుకోవాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు.

భాషా పండితుల సమస్యలను పరిష్కారిస్తామని చెప్పారు. పదవీ విరమణ పొందిన భాషా పండితుల భృతి కోతను ఎత్తేస్తామని ప్రకటించారు. భాషా పండిత మిత్రులకు ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేరుస్తామని ఉద్ఘాటించారు. తెలుగు భాష అభివృద్ధి తరువాయి 2లో

## అనుమతి లేకుండా భాజపాపై

# నోరు జారొద్దు

- బిజెపి నేతలు చేసినా వారి విజ్ఞతకే వదిలేద్దాం
- సోము వీర్రాజు వ్యాఖ్యలపై బాబు సీరియస్
- టీడీపీ నేతలు, కార్యకర్తలకు సీఎం దిశానిర్దేశం



అమరావతి: పార్టీ అనుమతి లేకుండా మిత్ర పక్షం భాజపాపై ఎవరూ నోరు జారొద్దని నేతలకు తెదేపా అధినేత చంద్ర బాబు ఆదేశించారు. భాజపా నేతలు తెలుగు దేశంపై విమర్శలు చేసినా వారి విజ్ఞతకే వదిలేయాలని హితవు పలికారు.

పార్టీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ భాజపా నేత సోము వీర్రాజుపై చేసిన వ్యాఖ్యలపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిత్ర బంధం పాటించాలని.. అందులోనూ క్రమశిక్షణ కలిగిన తెదేపా శ్రేణులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పార్టీ అనుమతి లేకుండా ఇష్టానుసారం విమర్శలు చేస్తే వూరుకునేది లేదని హెచ్చరించారు.

భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

## పెట్రోలు ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు కృషి



- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొన్ని సమస్యలొస్తాయి
- రాష్ట్రాల మద్దతు కోసం వేచి చూస్తున్నాం
- కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ

ఢిల్లీ: పెట్రోలియం ఉత్పత్తులను వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోకి తీసుకొచ్చే ఆలోచనకు సుముఖంగానే ఉన్నట్లు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు.పెట్రోలియం తరువాయి 2లో




## ప్రకృతి విపత్తు నిధి ఏర్పాటు చేస్తాం



- వెన్నుపోటు పొడవడంలో ఆయనకు అనుభవం ఉంది'
- రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం
- ప్రతీమండలంలో కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటుచేస్తాం
- రైతు ముఖాముఖిలో జగన్

అనంతపురం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి బుర్ర లేదనడానికి అనంతపురం ఉదాహరణ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అనంతపురం జిల్లాలో మరాల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతన్నలు, అక్కచెల్లెమ్మలతో ముఖాముఖి కార్యక్రమాన్ని మరాలలో నిర్వహించడం ఆనందంగా ఉందని చెప్పారు. 'రాష్ట్రంలో చంద్రబాబు నాయుడి నాలుగేళ్ల పాలనను చూశాం. మరో ఏడాదిలో ఎన్నికలు వస్తున్నాయని కార్యకర్తలకు చంద్రబాబు పిలుపునివ్వడాన్ని చూశాం. ఇలాంటి పరిస్థితిల్లో తరువాయి 2లో

# ముక్కోటి ఏర్పాట్లపై సమన్వయ సమావేశం



సింహాచలం : సింహాద్రినాధుని ఈనెల 29న జరుగబోయే ముక్కోటిఏకాదశి ఏర్పాట్లపై కార్యనిర్వాహణాధికారి కోడూరు అచ్చుత రామచంద్రమోహన్ పోలీస్ సమన్వయసమావేశం మంగళవారం కొండపైన జరిగింది. ముందుగా కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ 29వ తేదిన ఉత్తరద్వార దర్శనం ( ముక్కోటి ఏకాదశి) సందర్భంగా స్వామివారి ఉత్తరద్వార దర్శనం చేసుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు రావచ్చును అని కార్యనిర్వాహణాధికారి అన్నారు . జివిఎంసి, ఈపిడిసిఎల్ , అగ్నిమాపక , రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో స్వామివారి నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆరోజుఉదయం గం.4లకు తోలి దర్శనం అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజుకు అనంతరం భక్తులకు రూ.500/-, 100/-, 20/- లు టిక్కెట్లు విక్రయించనున్నట్లు అదేవిదంగా దర్మ దర్శనముకూడా ఉంటుందని కార్యనిర్వహణాధికారి తెలిపారు. స్వామివారు ఉత్తరద్వార దర్శనం ఉదయం గం.4.15నిల నుండి గం.9ల వరకు ఉంటుందని, అనంతరం స్వామివారు తిరువీధిలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆరోజు 15000వేల మందికి అన్నదానం చేస్తున్నాం అన్నారు . స్వామివారి ఉత్తరద్వార దర్శనంకు సంబందిచిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తూన్నట్లు ఆయన తెలిపారు . తరువాత ఏసిపి ఎల్ అర్జున్ మాట్లాడుతూ ఎప్పుడైనా సామాన్య భక్తునికే పెద్దపీట వేస్తాం అన్నారు . భక్తులకు ఎటువంటి అవాంచనీయ అసౌకర్యాలు , సంఘటనలు జరుగకుండా ఉండేందుకు అధిక సంఖ్యలో పోలిస్ లను ఉపయోగించనున్నట్లు తెలిపారు. అదేవిదంగా నిఘావర్గాల హెచ్చరికల దృష్ట్యా డాగ్ , బాంబ్ స్వాడ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు . ముఖ్యంగా సామాన్య భక్తున్ని దృష్టిలో పెట్టుకుని అన్యదా భావించకుండా రాజకీయ నాయకులు , మంత్రులు , ఉన్నతాధికారులు వారి వారికి కేటాయించిన క్యూలైన్ లో మాత్రమే వెళ్ళాలని , వారివెంట వచ్చే వారిని ఎంత వీలైతే అంత మందిని తగ్గించి దర్శనంకు రావాలని మనవిచేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం ప్రధాన అర్చక స్వాములు గొడవర్తి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆరోజు సహస్రనామార్చన , స్వర్ణపుష్పార్చన సేవలను సాయంత్రం జరుగుతాయన్నారు . సమావేశంలో ఏసిపి అర్జున్ , ఈఈ కోటేశ్వరరావు ,డిఇలు మల్లీశ్వరరావు,రమణ, ఏఈలు రాంబాబు, మురళీకృష్ణ, ఎస్ సన్యాసిరావు(తాతాజీ) ఏఈవోలు ఎంవికె ఆచార్యులు ,ఐ శ్రీనివాసరావు, ఆర్వివిఎసెస్ ప్రసాద్, ఏఇలు, సూపరిండేంట్లు , గోపాలపట్నం పోలిస్ రాణా సిఐ వైకుంఠరావు , ట్రాఫిక్ సిఐ కాంతారావు, తదితరులు పాల్గోన్నారు

## ఎస్బి హౌస్ నిర్వహణకు రూ.4లక్షలు విరాళం



సింహాచలం : విజయనగరంలో సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టూడెంట్ బోర్డింగ్ హౌస్ నిర్వహణకు సహ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ కొలకత్తాకు చెందిన మాజీ రిజిస్ట్రార్ వివి మల్లిఖార్జునరావు రూ4లక్షల రూపాయిల విరాళాన్ని కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుతరామ చంద్రమోహన్ కు మంగళవారం కొండపై స్వామివారి నిత్యకల్యాణ మండపంలో అందించారు. ఆలయ మర్యాదలప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం, వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డిడి రూపేణావిరాళం ఇచ్చినా సంబందిత అధికారివద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని ఓప్రకటనలో అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుంది.

దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్న 9491000635 నెంబర్ కు సంప్రదిం చవచ్చు లేదంటే నేరుగా మమ్మల్ని అంటే దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వారిని సంప్రదించగలరని కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ కోరారు.

### మాధవధారలో

## పోర్టు పెన్షనర్ల ఉద్యమం

మాధవధార : పెన్షనర్స్‌డే సందర్భంగా మాధవధారలో పెన్షనర్స్ అసోసియేషన్ మరియు పోర్టు పెన్షనర్లు ఉద్యమం చేపట్టారు.

పరిష్కారం కాని లోకల్ సమస్యలు

పోర్టు హాస్పిటల్ సమస్యలు మేడిక అధికారులకు వినిపించిననూ తగు పరిష్కార చర్యలు తీసుకోలేదు. అలాగే పోర్టు అధికారులు పెన్షనర్ల సమస్యలపై స్పందించలేదు. ఈనెల 22న జరుగు పెన్షన్ అదాలత్‌లో కొన్ని సమస్యలపై చర్చించబడును. ఈనెల 24న జరుగు జనరల్ బాడీ సమావేశంలో కామ్రేడ్ వి.వి.రామారావు సమక్షంలో కొన్ని సమస్యలపై చర్చించి కొన్ని తీర్మానాలు చేయుదురు. పోర్టు అధికారులకు, ప్రభుత్వానికి తెలియపరుస్తాము. కావున పెన్షనర్లందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## దేవరాపల్లి పిహెచ్‌సి కి 108 నియమించాలి




దేవరాపల్లి : స్థానిక ప్రజా ఆరోగ్య కేంద్రానికి 108 వాహనాన్ని ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండు చేశారు .మండల కేంద్రంలోని సిఐటియు కార్యలయంలో మంగళవారం సమావేశ మయ్యారు .ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి డి .వెంకన్న మాట్లడుతూ దేవరాపల్లి కి 108 అంబులెన్సు ను మంజూరు చేయలని అనేక పోరాటాలు చేశామని ,ఈ విషయమే జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లామన్నారు .పి హిచ్ సి కి 30 కిలో మీటర్ల దూరం నుంచి గర్భవతులు ,అనారోగ్యం తో బాధ పడుతూ వస్తున్నా గిరిజనులు ఎన్నో అవత్సలు పడుతున్నారని వారు అవేదన వ్యక్తం చెసారు .ప్రభుత్వం ఎప్పటికైన స్పందించి పినకోట ,దేవరాపల్లి పిహెచ్‌సి లకు 108 వాహనం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో గిరిజన సంగం నాయకులు రాజు ,కేవీపీస్ జిల్లా నాయకులు కె .అప్పారావు ,జె .దేముడు ,బి .ఈశ్వరరావు ,డి .చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు .

## మరుగుదొడ్లు వేగవంతం చేయాలి

**డిఎల్‌పిఒ శిరీషారాణి**



నర్సీపట్నం : నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంను మంగళవారం నర్సీపట్నం డిఎల్‌పిఒ శిరీషారాణి సందర్శించి పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పెండింగ్‌లో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నర్సీపట్నం మండలంలో ఇప్పటికే ఎనిమిది పంచాయతీలు ఓడిఎఫ్ అయ్యాయని వేములపూడి కూడా 31 నాటికి మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయితే నర్సీపట్నం మండలం పూర్తిస్థాయి ఓడిఎఫ్ మండలంగా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోళెం నరసింహమూర్తి, పంచాయతీ సెక్రటరి బివి. సుబ్రహ్మణ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ నాగ మల్లేశ్వరి, జానీ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులపై గీతంలో చర్చా గోష్ఠి




సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ సామాజిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు అధ్యక్షతన మానవ హక్కులపై మంగళవారం చర్చా గోష్ఠిని నిర్వహించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ వై.సత్యన్నారాయణ, ధాన్ ఫౌండేషన్ రామప్రభ, ప్రజ్వల్‌వాణి స్వచ్ఛంధ సంస్థ ప్రతినిది సుచిత్ర, డాక్టర్ ఉమారావు, స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ డాక్టర్ రోజెట్టా జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

చర్చాగోష్ఠిలో ప్రపంచంలో మానవ హక్కులు, మహిళలు, బాలల హక్కులు, బదిరులు, వివిధ వైకల్యాలలో బాధపడే వారికి గల హక్కులపై చర్చించారు. భారత రాజ్యాంగం ప్రజల హక్కులను పరిరక్షించడానికి గల అంశాలపై వక్తలు మాట్లాడారు.

## బోగస్ ప్రవచనాల ప్రసారంపై చర్యకు డిమాండ్

భీమునిపట్నం : ఏ.పి. రాష్ట్ర అర్చక సమాఖ్య ఉపాద్యక్షులు ,ఉతరాంధ్ర వైఖానస మండలి అద్యక్షులు రొంపిచర్ల. సింగరాచార్యులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి దెబ్బతీసేలా బోగస్ ప్రవచనాల ప్రసారం చేస్తున్న శివశక్తి సాయి టి.వి.చానల్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు రామయణము కల్పితమని, మూడు రకాల వాల్మీకి రామాయణాలను చూశానని, పరిశీలించానని రమణానంద మహర్షి చెబుతున్న బూట కపు మాటలను ఆయన తీవ్రంగా ఖండిచారు.తెలుగు లో ఆయన మాటలు వింటుంటే,భాషలో ఎక్కడ ఒత్తులు వుండాలో కూడా తెలియకుండా ప్రవచనాలు చేస్తున్నారని అన్నారు.

## తాగివాహనాలు నడిపితే జైలు తప్పదు

పరవాడ ఎస్ఐ వెంకటరావు



పరవాడ: పరవాడ మండలములో ఎంతటి వారైనా తాగి వాహనాలు నడిపితే జైలు తప్పదని, లాఅండ్ అర్డర్‌కు భంగం కలిగించినా సహించేది లేదని పరవాడ ఎస్ఐ వెంకటరావు అన్నారు. మంగళవారము విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ వాహనదార్లు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలిని అన్నారు. వాహనదార్లు నడిపే వాహనాలుకు సిబుక్, లైసన్స్ తప్పపి సరిగా ఉండాలని అన్నారు. త్రీబుల్ రైడింగ్ చేసిన వాళ్ళు మీద, తాగి వాహనాలు నడిపిన వారిమీద,హెల్మెట్ దరించలేనివారిమీద కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ వెంకటరావు అన్నారు.

## స్వచ్ఛ భారతం యువతదే

విశాఖపట్నం : ఈ నెల 16 నుండి స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్, అరిలోవలో జరుగుతున్న స్వచ్ఛ భారత్ పక్షోత్స వాలలో భాగంగా మంగళ వారం నాడు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బీజెఎంవై జాతీయ కార్యదర్శి ఆడారి కిషోర్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

గత 311 రోజులుగా నిరంత రాయంగా తాను నిర్వహిస్తున్న స్వచ్ఛతా కార్యక్రమాలకు జనులు పూర్తి సహకారం అందిస్తున్నారని, యువత నిండు మనస్సుతో పాల్గొంటున్నారని అన్నారు. విద్యర్థులచే స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించి వారితో పరిసరాల శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## పార్లమెంటును కుదిపేసిన మోదీ వ్యాఖ్యలు

క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు. ఎన్నికల ప్రచారంలో జరిగిన వాటిని సభను స్తంభింపచేసేందుకు ఉపయోగించరాదంటూ కాంగ్రెస్ ఎంపీలకు నచ్చజెప్పేందుకు స్పీకర్ ప్రయత్నించారు. అయితే ఈ విషయం ఎన్నికలకు సంబంధించింది కాదంటూ ఖర్గేతో పాటు ఎన్సీపీ నేత తారిక్ తన్వర్ స్పష్టం చేశారు. ఎంతకీ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన విరమించకపోవడంతో సభను అరగంట సేపు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. మరోవైపు రాజ్యసభలోనూ ఇదే అంశంపై గందరగోళం నెలకొంది. కాగా కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ సునీల్ జాఖర్ మాట్లాడుతూ... ఒకవేళ మన్మోహన్ సింగ్‌పై ప్రధాని చేసిన వ్యాఖ్యలు నిజమే అయితే ప్రభుత్వం కేసు పెట్టాలని సవాల్ విసిరారు. గుజరాత్ ఎన్నికల్లో పాకిస్తాన్తో కలిసి మన్మోహన్ సింగ్ కుట్రపన్నారంటూ ప్రధాని మోదీ ఆరోపించిన సంగతి తెలిసిందే.

## తెలుగు భాష గొప్పది

సంతోషం వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యంలో కేసీఆర్‌కు మంచి పట్టు ఉందన్నారు. దేశంలో ఇప్పటి వరకు రాష్ట్రపతిగా పనిచేసినవారిలో ముగ్గురు తెలుగువారే అని గుర్తుచేశారు. స్వాతంత్ర్యోద్యమంలో తెలుగువారి త్యాగాలు మరువలేనివని కొనియాడారు. అంగ్లేయులకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు వీరోచిత పోరాటం చేశారని, పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించారని కీర్తించారు. తెలుగు భాషాభివృద్ధికి గురజాడ విశేషకృషి చేశారన్నారు. తెలుగు భాషకు ఎంతో విశిష్టత ఉందని, దేశంలో అత్యధికంగా మాట్లాడే రెండో భాష తెలుగు అని అన్నారు. ప్రపంచం నలుమూలలా తెలుగువారు ఖ్యాతి పొందారన్నారు. హైదరాబాద్ అంటే బిర్యానీ, బ్యాడ్మింటన్, బాహుబలి అని పేర్కొన్నారు.

## సహాయక చర్యలందుతున్నాయా?

కున్నారు. అనంతరం అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో కేరళ చేరుకున్నారు. ప్రధాని మోదీకి కేరళ సీఎం పినరయి విజయన్ స్వాగతం పలికారు. కేరళలలో మత్స్యకారులను, రైతులను కలుసుకొని వారితో మాట్లాడారు. మధ్యాహ్నానికి కేరళలో పర్యటన ముగించుకున్న ప్రధాని వెంటనే కన్యాకుమారి చేరుకున్నారు. ఆయనకు తమిళనాడు గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్, సీఎం పళనిస్వామి స్వాగతం పలికారు. ఓఖీ తుపాను ధాటికి కన్యాకుమారిలోని పలు ప్రాంతాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఓఖీ తుపాను కారణంగా దాదాపు 60 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పర్యటనలో భాగంగా మోదీ ఓఖీ మృతుల కుటుంబాలను కలసుకొని మాట్లాడారు.

## హిమాచల్ సీఎం వీర్రభదసింగ్ రాజీనామా

పత్రాలను గవర్నర్ ఆచార్య దేవ్‌రత్‌కు అందజేశారు. వీర్రభదసింగ్ రాజీనామాకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ఆయనతో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు కూడా రాజీనామాలు సమర్పించారు. వీలైనంత త్వరగా ప్రభుత్వ భవనాలను కొత్త మంత్రులకు కేటాయించేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా గవర్నర్ సింగ్‌కు సూచించారు.

68 అసెంబ్లీ స్థానాలున్న హిమాచల్‌లో భాజపా 44 స్థానాలను గెలుచుకుంది. కానీ.. భాజపా సీఎం అభ్యర్థిగా నిలబడిన ప్రేమ్‌కుమార్ ధుమాల్ మాత్రం ఎన్నికల్లో ఓడిపోయారు. దీంతో కొత్త సీఎం అభ్యర్థి ఎవరనే విషయాన్ని భాజపా ప్రకటించనుంది. ముఖ్యమంత్రి పేరును పార్టీ పార్లమెంటరీ బోర్డు నిర్ణయిస్తుందని భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్ షా వెల్లడించారు. సీఎం అభ్యర్థి రేసులో కేంద్రమంత్రి జేపీ నడ్డా, భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జైరామ్ ఠాకుర్, సురేష్ భరద్వాజ్‌ల పేర్లు వినిపిస్తున్నాయి.

## పెట్రోలు ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు కృషి

ఉత్పత్తులను ఎందుకు జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదని ప్రతిపక్ష నేతలు వేసిన ప్రశ్నకు సమాధానంగా జైట్లీ ఈ విధంగా బదులిచ్చారు. గతంలో యూపీఏ ప్రభుత్వం కూడా పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీలోకి చేర్చకుండా ముసాయిదాను ప్రవేశపెట్టింది. ఎందుకంటే.. వాటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం వల్ల రాష్ట్రాలు, కేంద్రం మధ్య సమస్యలు వస్తాయని వారికి ముందుగానే తెలుసు. పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్రాల మద్దతు కోసం వేచి చూస్తున్నాం. వాళ్లు అంగీకరిస్తే.. త్వరలోనే దీన్ని అమల్లోకి తీసుకొస్తాం అని జైట్లీ తెలిపారు.

పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే అవకాశాలు ఉన్నట్లు ఇటీవల జీఎస్టీ మండలి సభ్యుడు, బిహార్ ఉపముఖ్యమంత్రి సుశీల్ మోదీ సంకేతాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా పలుమార్లు తెలిపారు.

## ప్రకృతి విపత్తు నిధి ఏర్పాటు చేస్తాం

మనకు ఎలాంటి నాయకత్వం కావాలి అన్న విషయంపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. మనకు అబద్దాలు చెప్పే నాయకుడు కావాలా?. మోసం చేసే నాయకుడు కావాలా? అని అడుగుతున్నా. చంద్రబాబు ఎన్నికల సమయంలో చెప్పిన ప్రతి మాట అబద్ధం అన్న విషయం మనకు తెలిసిందే.

రైతులను ఉద్దేశించి చంద్రబాబు ఏమన్నారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. బ్యాంకుల్లో బంగారం బయటకు రావాలంటే బాబు రావాలి అన్నారు. రైతు రుణాలు మాఫీ అవ్వాలంటే బాబు రావాలి అన్నారు. బాబు అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల తర్వాత అడుగుతున్నా బ్యాంకుల్లో పెట్టిన బంగారం ఇంటికి వచ్చిందా?. పైగా వేలం అంటూ బ్యాంకుల నుంచి రైతుల ఇళ్లకు నోటిసులు వస్తున్నాయి. రుణమాఫీతో కనీసం వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి ఉంది. ఏ పంటను చూసిన కనీసం గిట్టుబాటు ధర కూడా రైతుకు దక్కడం లేదు.

కరువు, అకాల వర్షాలతో రైతులకు చివరకు మిగిలిందేంటి?. ఎకరాకు కనీసం నాలుగైదు బస్తాలు కూడా దిగుబడి రావడం లేదు. ఇలాంటి స్థితిలో 44 కేజీలకు బస్తాను రూ.1300లకు ఇవ్వాలని అడగడం దారుణం. వేరుశెనగ, పత్తి పంటలకు రాష్ట్రంలో మద్దతు ధర లేదు. గత ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వస్తే రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని నేను చెప్పాను. రాజకీయాల్లో నేను సీనియర్‌ను రూ. 5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని పెడతాను అని చంద్రబాబు అన్నారు. మరి చేశారా?. వెన్నుపోటులో రాజకీయ అనుభవం మాత్రమే చంద్రబాబుకు ఉంది. రైతుల నుంచి తక్కువ ధరలకు పంటను కొని హెరిటేజ్ ద్వారా ఎక్కువ ధరలకు బాబు అమ్ముకుంటున్నారు. ఉపాధి హామీ పనుల గురించి అనంత ప్రజలను అడిగా. ఏడెనిమిది నెలల నుంచి బిల్లులు అందడంలేదని సమాధానం వచ్చింది. చంద్రబాబు పుణ్యాన నాలుగు లక్షల మంది అనంతపురం జిల్లా వాసులు బెంగుళూరు, కేరళలకు వలస వెళ్తున్నారు. రాయలసీమకు నీళ్లు ఇస్తున్నామని ప్రభుత్వం డబ్బాలు కొట్టుకుంటోంది. నీళ్లు ఇస్తుంటే 63 మండలాలను కరువు మండలాలుగా ప్రతి ఏటా ఎందుకు ప్రకటిస్తున్నారు?. చంద్రబాబు బుర్ర లేదనడానికి అనంతపురం ఉదాహరణ. హంద్రీనీవా ప్రాజెక్టును వైఎస్ 6 వేల కోట్లతో దాదాపుగా పూర్తి చేశారు. ఒట్టి పిల్ల కాలువలను చంద్రబాబు తవ్వించి ఉంటే అనంతకు నీళ్లు అందేవి. కానీ బాబు ఆ పని చేయరు. శ్రీశైలంలో నీళ్లు నిండుగా ఉంటాయి. పోతిరెడ్డిపాడు నుంచి ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌ను నిర్మించాలన్న ఆలోచన దిక్కుమాలిన ముఖ్యమంత్రికి రాదు. రైతులకు భరోసా ఇవ్వడానికే ప్రజాసంకల్పయాత్ర చేస్తున్నాను. అక్కచెల్లెమ్మల అధ్వాన్నమైన పరిస్థితిని అర్థం చేసుకుని అండగా ఉండటానికి పాదయాత్రను మొదలుపెట్టాను. ప్రజలకు మంచి చేసేందుకు వైఎస్ఆర్ సీసీ నవరత్నాలను ప్రకటించింది. వాటిలో మార్పులు చేర్పులు చేయడానికి కూడా సిద్ధంగా ఉంది. మీరు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుతున్నా. సాధారణంగా మన రైతులు నాలుగు సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిని అధిగమించి రైతును రాజుగా మార్చాలనే తలంపుతో 'రైతు భరోసా'ను నవరత్నాలు ఒకటిగా చేర్చా. రైతు భరోసా ఇలా రైతులకు ఇలా అండగా నిలుస్తుంది.

## తెలుగు భాషను బతికించుకోవాలి

కొరకు, ఒక అద్భుతమైన జీవ భాషగా తీర్చిదిద్దడానికి కావాల్సిన ప్రకటనలు చేయాలని భావించాను. కానీ ఇప్పుడు ప్రకటన చేయలేకపోతున్నామని సీఎం తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా తెలుగు భాషాభివృద్ధి విషయంలో వందల, వేల సూచలను వచ్చాయన్నారు. జనవరి మొదటి వారంలో భాషా సాహితీ సదస్సు నిర్వహించి భాషాభివృద్ధి ప్రణాళికను ప్రకటిస్తామని చెప్పారు. తెలుగు మహాసభలను సంతోషంగా నిర్వహించుకొని గొప్పగా ముందుకు వెళ్లామని తెలిపారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి.. ప్రతీ ఒక్కరూ సభలను విజయవంతం చేసేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎదురైన సమస్యలను వచ్చే సభల్లో రానివ్వమని స్పష్టం చేశారు. నేను చెప్పిన పద్యాలకు పలువురు నన్ను అభినందించారు. ఒక నవ్వుల పద్యంతో నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను అని ఆ పద్యం చదివి వినిపించి సీఎం తన ప్రసంగాన్ని ముగించారు.

## భవన నిర్మాణ సంస్థకు శ్రీముఖం

విల్లివాక్కం : వినియోగదారుడి నుంచి అడ్వాన్స్ తీసుకుని గృహాన్ని అందజేయడంలో ఆలస్యం చేసిన భవన నిర్మాణ సంస్థ బాధితుడికి రూ.5.87 లక్షలు తిరిగి చెల్లించాలని వినియోగ దారుల ఫోరం ఉత్తర్వులు జారీ చేసింది. చెన్నై ముగప్పేరుకు చెందిన వేణుగోపాల్ కాంచీపురం జిల్లా నల్లంబాక్కంలోని ప్రయివేటు భవన నిర్మాణ సంస్థతో రూ.29 లక్షలకు ఇంటిని కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చు కున్నారు. దీనికి అడ్వాన్స్‌గా రూ.5.87 లక్షలు చెల్లించారు. కానీ.. సదరు భవన నిర్మాణ సంస్థ గృహాన్ని అందజేయడంలో ఆలస్యం చేయడంతో తాను చెల్లించిన అడ్వాన్స్ తిరిగి ఇవ్వాలని వేణుగోపాల్ సంస్థను కోరారు. అయితే ఆ సంస్థ ఆ మొత్తాన్ని చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బాధితుడు వినియోగదారుల ఫోరంలో పిటిషన్ దాఖలు చేశారు.

### పాపులేషన్, హెల్త్, డెవలప్‌మెంట్‌పై
# నేటి నుంచి అంతర్జాతీయ సదస్సు

**ఏయూ గణాంక శాస్త్ర విభాగం -ఐఏఎస్‌పి ఆధ్వర్యంలో నిర్వహణ**



ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం గణాంక శాస్త్రం(స్టాటస్టిక్స్) విభాగ నిర్వహణలో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు 'పాపులేషన్, హెల్త్ అండ్ డెవలప్‌మెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఇండియన్ అసోసియేషన్ ఫర్ ద స్టడీ ఆఫ్ పాపులేషన్ (ఐఏఎస్‌పి) అధ్యక్షులు డాక్టర్ యు.వి సోమయాజులు తెలిపారు. మంగళవారం ఏయూ స్టాటస్టిక్స్ విభాగంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సదస్సు వివరాలను తెలియజేశారు. ఐఏఎస్‌పి 38వ వార్షిక సమ్మేళనంలో భాగంగా ఈ సదస్సును నిర్వహించడం జరుగుతోందన్నారు.

బుధవారం ఉదయం 10 గంటలకు ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సదస్సును ప్రారంభిస్తారన్నారు. సదస్సులో యుఎన్‌ఎఫ్‌పిఏ(భారత) అసిస్టెంట్ రిప్రజెంటేటివ్ డాక్టర్ వెంకటేష్ శ్రీనివాసన్ కీలకోపన్యాయం అందిస్తారు. సదస్సులో ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు తదితరులు పాల్గొంటారన్నారు. శుక్రవారం మద్యాహ్నం 12 గంటలకు జరిగే ముగింపు వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎల్.వి సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిధిగా పాల్గొంటారన్నారు.

కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అధ్యక్షత వహిస్తారు. జనాభా అనుసంధా నితంగా విద్య, అభివృద్ధి అంశాలపై మేధో మధనానికి వేదికగా అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం జరుగు తోందన్నారు. జనాభా సంబంధిత అంశాలపై అధ్యయనం జరుపుతున్న శాస్త్రవేత్తల నుంచి విలువైన జ్ఞానాన్ని పంచుకోవడానికి, బదలాయింపు చేసుకోవడం సదస్సు ప్రధాన ఉద్దేశ మన్నారు.

సదస్సులో దేశం నలుమూలల నుంచి, అమెరికా, కెనడా, ఇంగ్లాండ్, బంగ్లాదేశ్‌కు చెందిన ప్రతినిధులు సైతం హాజరువు తున్నారన్నారు. కార్యక్రమంలో సదస్సు జనరల్‌చైర్ ఆచార్య కె.శ్రీనివాసరావు, ఐఏఎస్‌పి ఉపాధ్యక్షులు డాక్టర్ కె.వీఎస్ సుబ్రహ్మణ్యం, స్టాటస్టిక్స్ విభాగాధిపతి ఆచార్య ఎల్.వి రావు, సదస్సు కన్వీనర్ ఆచార్య బి.మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడు క్రిస్మస్ వేడుకలు

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం: క్రిస్మస్ సందర్భంగా నేడు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం హైటీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామన్నారు. ఈ సంద ర్భంగా జరిగే కార్యక్రమాలకు గౌరవ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన నున్నారన్నారు. ఈ హైటీ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలన్నారు.

# డిసిఐ ఉద్యోగుల సమ్మె పోరాటానికి

## సిపిఎం మద్దతు

విశాఖపట్నం : ఈనెల 20,21,22 తేదీల్లో మూడురోజులు డిసిఐ ఉద్యోగులు డిసిఐ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న సమ్మె పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్(మార్క్సిస్టు) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది.

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డిసిఐ)ని 100శాతం ప్రైవేటీకరించాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయం ఎన్. వెంకటేష్ అనే డిసిఐ ఉద్యోగి నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. నా ప్రాణ బలిదానం తరువాతనైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి డిసిఐ ప్రైవేటీకరణ నిలిపివేయాలని సూసైడ్‌నోట్‌లో వ్రాసి వెంకటేష్ ఈ నెల 4న విజయనగరం జిల్లా నెల్లిమర్ల వద్ద రైలు క్రింద తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నారు. డిసిఐ అత్యంత లాభాలతో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. సుమారు 1580మంది పర్మినెంట్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. పరోక్షంగా కొన్ని వందలమంది జీవనం సాగిస్తున్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌ను బిజెపి ప్రభుత్వం కారుచౌకగా కట్టబెట్టాలని దురలోచన చేస్తున్నది. ప్రభుత్వరంగ పరిశ్రమలను ధ్వసం చేస్తున్నది. మన విశాఖలోని హిందూస్థాన్ జింక్‌ని వాజ్‌పేయి ప్రధానమంత్రి ఉన్న కాలంలోనే వేదాంతకు అమ్మివేసింది. ఇప్పుడు మోడీ ప్రధానమంత్రిగా వున్న కాలంలోనే మన డిసిఐని అమ్మాలని చూస్తున్నది. బిజెపి ప్రభుత్వరంగ పరిశ్రమల వ్యతిరేక చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నది. డిసిఐ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి విశాఖ ప్రజానీకం కార్మికులు, ఉద్యోగులు యావన్మంది మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తిచేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం తన తప్పుడు నిర్ణయాన్ని విడనాడి డిసిఐ ప్రయివేటీకరణ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# పౌష్టికాహారం పై అవగాహన




భీమునిపట్నం : స్థానిక ఐ.సి.డి.ఎస్ కార్యాలయంలో ఫుడ్ అండ్ న్యూట్రీషన్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన పౌష్టికాహారం అవగాహన సదస్సుకు భీమిలి జోన్ టీడీపీ అధ్యక్షుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో అంగన్వాడీ కార్యకర్తలు బాధ్యతాయుతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు మతా శిసుమరణాలు తగ్గుముఖం పట్టడంతో అంగన్వాడీ పాత్ర ఎంతో వుందని అన్నారు. పౌష్టికాహార ప్రయోజనాలు పై మురికివాడల్లో అవగాహన కలిపించాల్సిన అవసరం వుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహార ఎగ్జిభిషన్ ప్రారంభించి అంగన్వాడీ టిచర్స్ కు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో భీమిలి ఇ.సి.డి.ఎస్ సి.డి.పి.వో డి.వెంకటేశ్వరి , ఫుడ్ అండ్ న్యూట్రీషన్ ఆఫీసు ఇన్ చార్జ్ దుర్గమ్మ ,టిడిపి.నాయుకులు జి.పోలిరాజు. పి.యోగి గిడుతూరి.శ్రీనివాసరావు, ఇ.సి.డి.ఎస్ సూపర్ వైజర్స్ కె.సుసిమిత, నాగేశ్వరి, శ్రేదేవి, కృష్ణకుమారి,మేరీ,అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



**37వ వార్డులో రాంజీ ఎస్టేట్ గ్రామంలో సుమారు 35 సంవత్సరంల క్రితం నిర్మించి శిథిలావస్థకు చేరుకొన్న భవనానికి బదులుగా ప్రతిష్టాత్మకంగా నిర్మించి నున్న నూతన ప్రభుత్వ ప్రజా ఆరోగ్య కేంద్రంనకు (జిపిహెచ్‌సి) సుమారు అరవై లక్షల నిధులతో మన ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు బాజపా ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజుచే శంకుస్థాపన స్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గంకల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.**

# భీమిలిలో విశాఖ జిల్లా నెట్ బాల్ జట్ల ఎంపిక



భీమునిపట్నం : భీమిలి సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హై స్కూల్ క్రీడామైదానంలో ఈ నెల 24 వతేదీ నుండి 26 వరకు విజయవాడ లో రాష్ట్ర స్థాయి పాటశాలల క్రీడాపోటీల్లో విశాఖపట్నం జిల్లా నుంచి నెట్ బాల్ పోటీల్లో పాలుగోవడానికి భీమిలి లో 14 సంవత్సరాల బాల బాలికల జట్లను ఎంపిక చేశారు. భీమిలి సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హై స్కూల్ క్రీడామైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించారు.

ఈ ఎంపికలను సెయింట్ ఆన్స్ హై స్కూల్ కో ఆర్డినేటర్ సిస్టర్ దీప ప్రారంభించారు. జిల్లా పి.ఇ.టి. అసోసి యేషన్ కార్యదర్శి ఎస్.లలిత కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ హై స్కూళ్ల నుంచి వచ్చిన బాలబాలికల నుంచి 12 మంది చొప్పున ఇరు జట్లని ఎంపిక చేశామన్నారు.

వీరు విశాఖ జిల్లా తరుపున విజయవాడలో జరగబోవు లో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఇందులో ఎంపిక సభ్యులు నల్లా.శ్రీనివాసరావు, నారాయణరావు, త్రినాధ రావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం




భీమిలీ : భీమునిపట్నం మండలం దాకమర్రి లో గల వైజాగ్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ మరియు ఏ ఎస్ రాజ బ్లడ్ బ్యాంకు సంయుక్త ఆద్వర్యంలో మెగా రక్తదాన శిభిరం నిర్వహించారు .ఈ శిభిరం లో సుమారు 150 విద్యార్థులు రక్తదానం చేశారు.ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ గేదెల శివ శంకరరావు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చెయాలని తపన విద్యార్ధులలో పెంపొందించాలని అన్నారు. ప్రిన్సిపల్ బి.పూర్ణ సత్య నారాయణ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సమాజసేవ పట్ట ఆసక్తి పెంచుతుందని అన్నారు డాక్టర్ బి.వర ప్రసాదరావు, ఎస్.లక్ష్మణరావు, ఎన్.గోపీ నాథ్ రెడ్డి ,ఏ ఎస్ రాజ బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి చంద్రన్న కానుకలు పంపిణీ

**- చంద్రన్న కానుకల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే డీలర్లపై చర్యలు**
**- కానుకల పంపిణీ లో నాణ్యత లోపిస్తే నేరుగా పిర్యాదు చేయండి**
**- చంద్రన్న కానుకల నాణ్యత ను పరిశీలించిన జేసి సృజన**



విశాఖపట్నం : చంద్రన్న క్రిస్మస్, సంక్రాంతి కానుకలను నేటినునుండి రేషన్ డిపోల్లో పంపిణీ చేసే విదంగా చర్యలు చేపట్టినట్లు జేసి సృజన పెర్కొన్నారు. ఈమేరకు ఆర్ .అండ్ .బి కూడలి వద్ద నున్న పౌర సరఫరాల శాఖ గుడౌన్స్ లో డిపో లకు పంపిణీ చేసేందు సిద్ధంగా ఉన్న చంద్రన్న కానుకల నాణ్యతను మంగళవారం ఉదయం ఆమే పరిశీలించారు. బుధవారం నుండి చంద్రన్న కానుకలను ప్రజలకు పంపిణీ చేసేవిధంగా చర్యలు చేపటినట్లు వెల్లడించారు . నేటినుండి 26 వ తేది వరకు చంద్రన్న కానుకలను పంపిణీచేయడం జరుగుతుందని మిగిలిన లబ్ది దారులు జనవరి 1 వ తేది నుండి చంద్రన్న కానుకలను యధావిధిగా పొందొచ్చని సూచించారు. ఈ సందర్భంగా జేసి మాట్లడుతూ క్రిస్మస్ , సంక్రాంతి పండుగలను పురష్కరించుకొని లబ్ది దారులకు చంద్రన్న కానుకల పంపిణిలో బాగంగా ప్రజలకు బయట 305 మార్కెట్ విలువగల పండుగ సామాగ్రిని 226 .58 పైసలు వ్యచించి రాష్ట్ర ప్రభుత్వం లబ్ది దారులకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు . అందులో గోధుమ పిండి 1 కేజి , కందిపప్పు 1/2 కేజి , పామాయిల్ 1/2 లీటర్ , చనగపప్పు 1/2 కేజి , బెల్లం 1/2 కేజి , నెయ్యి 100 గ్రాముల తో పాటుగా ఒక క్యారీ బ్యాగ్ ను పంపిణికి సిద్ధం చెయడం జరిగిందని ప్రజలు తమకి సంబందించిన రెషన్ షాపుల వద్ద చంద్రన్న కానుకలను అందుకోవాలని కోరారు. అదేవిధంగా చంద్రన్న కానుకల పంపిణీలో అవకతవకలకు పాల్పడితె డీలర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కానుకల పంపిణీ లో నాణ్యత లోపిస్తే నేరుగా తనకి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

# ద్రోణంరాజు ఒక రాజకీయ విశ్వవిద్యాలయం

**నగర కాంగ్రెస్ కార్యదర్శి కె.గోపాల్‌రెడ్డి**



**మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నగర కాంగ్రెస్ కార్యదర్శి కె గోపాల్‌రెడ్డి**

విశాఖపట్నం : ద్రోణం రాజు ఒక రాజకీయ విశ్వ విద్యాలయం అని నగర కాంగ్రెస్ కార్యదర్శి కె.గోపాల్ రెడ్డి అన్నారు. ద్రోణంరాజు సత్యనారాయణ 85వ జయంతి సందర్భంగా 31వ వార్డు కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రోణం రాజు సత్యనారాయణ శిష్యరికంలో ఎంతోమంది సాధారణ కార్యకర్తలు జాతీయ, రాష్ట్రస్థాయికి ఎదిగి ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. ద్రోణంరాజు రాజకీయ విశ్వవిద్యాలయంగా ఖ్యాతి పొందారన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో నేనున్నానని కార్యకర్తలకు భరోసా ఇచ్చి అండగా నిలిచి తద్వారా కాంగ్రెస్ పార్టీని బోలపేతం చేశారన్నారు. విశాఖపట్నం నుంచి గల్లి నుంచి ఢిల్లీ వరకు ఎదిగిన నాయకుడు ద్రోణంరాజు సత్య నారాయణ ఒక్కరేనన్నారు. నిత్య ప్రజా సేవకునిగా విశాఖపట్నం ప్రజలు, కార్యకర్తలు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ పుట్టిందే పోరాటం నుంచి అని కాంగ్రెస్ పార్టీకి గెలుపు, ఓటమి కొత్త కాదని, పార్టీకి గెలుపుతో సంబంధం లేదని, ప్రజా సంక్షేమమే పార్టీ లక్ష్యమని అన్నారు. ద్రోణంరాజు సత్య నారాయణను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నేతలు మధుర, లక్ష్మి, మున్ని, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీరుస్తున్న చంద్రన్న ప్రభుత్వం

### - పేదవాని పర్వదినానికి చంద్రన్న కానుక - మంత్రి దేవినేని ఉమా




మైలవరం : పేదల సంతోషమే ధ్యేయంగా వారికోసమే పనిచేస్తున్న చంద్రన్న ప్రభుత్వం పేదల అన్నార్తిని తీర్చేందుకే తీవ్రంగా కృషి చేస్తుందని ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం ఉదయం జలవనరుల శాఖ కార్యాలయంలో మంత్రి ఉమా మైలవరం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుల తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉమా మాట్లాడుతూ, ఇతర రోజులకు భిన్నంగా పండుగ రోజుల్లో పేదలు కూడా సంతోషంగా ఉండాలని, వారు కడుపునిండా సంతృప్తిగా భోజనం చేయాలన్న సదుద్దేశంతో కుల, మత భేదాలు లేకుండా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి పండుగ సరుకులు అందేలా చంద్రన్న కానుక అనే సరికొత్త విధానానికి ఏపీ ప్రభుత్వం తెరతీసిందన్నారు. క్రైస్తవులకు క్రిస్టమస్ కానుక, హిందువులకు సంక్రాంతి కానుక, ముస్లింలకు రంజాన్ తోఫా పేరుతో గోధుమపిండి, శనగపప్పు, కందిపప్పు, బెల్లం, పామ్ ఆయిల్, నెయ్యి వంటి ఆరు రకాల సరుకులతో పాటు రూ.13ల విలువగల క్యారీ బ్యాగ్ ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. అనంతరం చంద్రన్న కానుకల బ్యాగ్ లో సరుకుల నాణ్యతను మంత్రి స్వయంగా పరిశీలించారు. డిసెంబరు 20వ తేదీ నుండి 26 వరకు క్రిస్టమస్ కానుకలు, 2018 జనవరి 16 వరకు సంక్రాంతి కానుకలు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు.

ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో మిగిలిన గ్రామాల్లో ఈ నెల 27వరకు పర్యటించనున్నట్లు 20వ తేదీ కూనపరాజుపర్వ, ముచ్చినపల్లి, 21వ చెరువు మాధవరం, దుగ్గిరాలపాడు, తెల్ల దేవరపాడు, 22న చంద్రగూడెం, 23న కేంద్ర మంత్రి గడ్కరీ గారితో పోలవరం పర్యటన లో పాల్గొని, 24న జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ, 26న పుల్లూరు, 27వ తేదీ చంద్రాల గ్రామంతో కార్యక్రమం పూర్తి అవుతుందని తెలిపారు.

### ఈనెల 27న
# ప్రశాంతి పాలిటెక్నిక్‌లో జాబ్ మేళా

అచ్యుతాపురం: ఈనెల 27న స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ జాబ్‌మేళాకు నియోజకవర్గ పరిధిలో ఉన్న టెన్త్, ఇంటర్, డిగ్రీ, పిజి, డిప్లొమా, ఇంజనీరింగ్, ఫార్మశీ లో ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలను జాబ్ స్కిల్స్ డాట్ ఏపియస్‌యస్‌డిసి డాట్‌ఇన్) నందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 27న ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో వెబ్‌సైట్ నందు నమోదు చేసుకున్న రిఫరెన్స్ నెంబర్‌తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు ఒరిజినల్, జెరాక్స్, ఆధార్, రేషన్‌కార్డు జెరాక్స్, ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో, మూడు రెస్యూమ్‌లతో నిరుద్యోగ యువతీ, యువకులు హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4252422, 9959361548, 703636 3272కు సంప్రదించాలన్నారు.

శ్రద్ధాంజలి

మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీరు మానుండి దూరమైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాం. మా అమ్మగారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో.

స్వర్గీయ శ్రీ పసగాడ సరస్వతి గారు
W/o పసగాడ అప్పలస్వామి గారు (లేటు)
జననం: 21-11-1924 మరణం: 8-12-2017

కుమారులు
రత్న వెంకట అప్పారావు, శంకర్ సత్యనారాయణ, రత్న గోపాల్, రత్న దుర్గామోహన్

కోడళ్లు
లీలాబాయి, కృష్ణ కుమారి, చంద్రకళ, వసుంధర

కుమార్తెలు
రమారత్నకుమారి, రత్నదుర్గ భ్రమరాంభ

అల్లుళ్లు
గంగాధర్, సోమేశ్వరరావు, మల్లిఖార్జునరావు

మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు, మునిమనుమరాండ్రు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ 20-12-2017 పద్మశాలి భవన్, Opp శంకరమఠం ఎదురుగా, ద్వారకానగర్, విశాఖపట్నం -16, ✆ 9010202503

# విజయభాను సంపాదకీయం

## స్పష్టమైన వ్యతిరేకత

గత లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ మెజారిటీ సాధించినప్పటికీ, దేశవ్యాప్తంగా అంత బలంగా లేదు. కాంగ్రెస్ పరిపాలనపై వ్యతిరేకత ఉండి, బీజేపీ ఏకైకప్రత్యామ్నాయంగా కనిపించడం వల్ల మెజారిటీ సాధించగలిగింది. కానీ ఆ తరువాత తన మెజారిటీకి తగినట్టుగా దేశ వ్యాప్తంగా స్థిరపడలేక పోయింది. దీనికి తోడు మోదీ నిర్ణయాల మూలంగా బీజేపీ మీద ప్రజల్లో వ్యతిరేకత ప్రబలింది. గుజరాత్‌లో ఆ వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. గుజరాత్‌లో అధికారాన్ని కాపాడుకున్న బీజేపీ హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాన్ని కాంగ్రెస్ నుంచి చేజిక్కించుకోవడం విశేషం. హిమాచల్‌ప్రదేశ్‌తో పోలిస్తే గుజరాత్ ఎన్నికలు అత్యంత ఆసక్తిని రేకెత్తించాయి. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం కావడం కావడం వల్ల గుజరాత్‌లో గెలుపు కోసం ఆయన సర్వశక్తులు ఒడ్డాల్సి వచ్చింది. ఏడాదిన్నరలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతుండటంతో తమ ప్రతిష్ఠకు గుజరాత్ ఫలితాలు కీలకమని మోదీ, పార్టీ అధ్యక్షుడు అమిత్ షా భావించారు. పెద్ద నోట్లు రద్దు చేయడం, జీఎస్టీని ప్రవేశ పెట్టడం తరువాత ప్రజాభిప్రాయం ఎట్లా ఉందనే విషయమై దేశవ్యాప్తంగా ఆసక్తి వ్యక్తమవుతున్నది. ప్రధాని మోదీ జనాకర్షణ తగ్గిందా అనే అనుమానాలు కూడా రాజకీయ పరిశీలకులలో కలుగుతున్నాయి. ఎన్ని అనుమానాలు ఉన్నప్పటికీ బీజేపీ గెలిచింది, కానీ ఈ విజయం అంత సులభంగా దక్కలేదు. ప్రధాని మోదీ ప్రతిష్ఠ 2014 ఎన్నికల ముందు మాదిరిగా లేదు. సమర్థుడైన ముఖ్యమంత్రి లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం బలహీనంగా ఉన్నది. పటీదార్ల ఆందోళన బీజేపీ ఓటు బ్యాంకును దెబ్బకొట్టింది. ఒక దశలో ఓటమి భయం బీజేపీని పీడించింది. ప్రధాని మోదీ చివరి రెండు వారాలలో రాష్ట్రమంతటా ముప్ఫై నాలుగు సభల్లో పాల్గొన్నారు. గుజరాత్ స్వాభిమానాన్ని గుర్తు చేస్తూ ప్రచా రం కావించారు. ప్రధానిగా ఆయన ప్రతిష్ఠను కాపాడాలనేది ఆయన సందేశమైపోయింది. భూమి పుత్రుడు ప్రధానిగా ఉండటంతో పాటు, బీజేపీ సైద్ధాంతిక పునాదితో గుజరాత్‌లో పాతుకపోయి ఉన్నది. కానీ గుజరాత్ వ్యాప్తంగా ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో, యువ ఓటర్లలో బీజేపీ పట్ల వ్యతిరేకత ప్రబలింది. అయితేనేం, ఈ ప్రతికూలతలను బీజేపీ అధిగమించగలిగింది. ఇరువై ఏండ్లకు పైగా గుజరాత్‌లో అధికారంలో ఉన్న బీజేపీని వ్యతిరేకించే ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ తప్ప మరే ప్రత్యామ్నాయం లేదు. ఇష్టం ఉన్నా లేకపోయినా పలు సామాజిక వర్గాలు కాంగ్రెస్ వైపు నిలిచాయి. కాంగ్రెస్ పార్టీ బలమైన పునాది కలిగి, సమర్థవంతమైన నాయకత్వాన్ని కలిగి ఉంటే గుజరాత్‌లో విజయం సాధించేదే. కానీ బీజేపీ వ్యతిరేకతను ఉపయోగించుకొని గెలువలేక పోయింది. రాహుల్ గాంధీ ఒకప్పటితో పోలిస్తే నాయకుడిగా కొంత ఎదిగారు. గుజరాత్ ఎన్నికల తరువాత పార్టీ శ్రేణులలో రాహుల్ పట్ల నమ్మకం కొంత ఏర్పడ్డది. కానీ ప్రజలను మెప్పించి పార్టీని గెలుపు బాటలో నడిపించడానికి అది సరిపోదు. పటీదార్ల నాయకుడు హార్దిక్ పటేల్‌ను, క్షత్రియ- వెనుకబడిన తరగతులకు చెందిన అల్పేశ్ ఠాకూర్ ను, దళిత నాయకుడు జిగ్నేశ్ మేవానీని తమవైపు తిప్పు కోవడం వల్ల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మస్థై ర్యం పెరిగింది. కానీ కులనాయకులతో పార్టీ బలం ఎప్పుడూ పెరుగదు. మోదీ అభివృద్ధి విధానం వల్ల పారిశ్రామికాభివృద్ధి జరిగినప్పటికీ, ప్రజా జీవనంలో మెరుగుదల లేదని వివిధ అధ్యయనాలలో వెల్లడైంది. గ్రామీణ ప్రజలలో అసంతృప్తి ఏర్పడటానికి కారణాలు ఏమిటి? ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ చేయదలుచుకున్నదేమిటి అనేది రాహుల్‌గాంధీ వివరించ లేకపోయారు. మోదీ ఉద్వేగభరిత ప్రచారానికి ప్రతిగా రాహుల్ ఆర్థికాంశాల ఎజెండాను చర్చ కు తేలేక పోయారు. గుజరాత్ ప్రచార సరళిని దేశ ప్రజలంతా ఆసక్తితో గమనించారు. రాహుల్ గాంధీ గతంతో పోలిస్తే ఎదిగినట్టు కనిపించారే తప్ప, ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలను, పరిపాలనా సరళిని చేపట్టగలరనీ, మోదీకి ప్రత్యామ్నాయం కాగలరని ప్రజలకు అనిపించలేదు. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌ల బలహీనతను గుజరాత్ ఎన్నికలు బయటపెట్టాయి. గత లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ మెజారిటీ సాధించినప్పటికీ, దేశవ్యాప్తంగా అంత బలంగా లేదు. కాంగ్రెస్ పరిపాలనపై వ్యతిరేకత ఉండి, బీజేపీ ఏకైక ప్రత్యామ్నాయంగా కనిపించడం వల్ల మెజారిటీ సాధించగలిగింది. కానీ ఆ తరువాత తన మెజారిటీకి తగినట్టుగా దేశ వ్యాప్తంగా స్థిరపడలేక పోయింది. దీనికి తోడు మోదీ నిర్ణయాల మూలంగా బీజేపీ మీద ప్రజల్లో వ్యతిరేకత ప్రబలింది. గుజరాత్‌లో ఆ వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది.

## విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారుల్ని ప్రోత్సహించాలి

### - బినామీ నిర్వహకులకు స్వస్తి చెప్పాలి - మంత్రి గంటాకు చెన్నా వినతి



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వ ర్యంలో గత కొంతకాలంగా విశాఖ జిల్లాలో నిర్వ హిస్తున్న వివిధ సాంస్కృతిక ఉత్సవాలలో ఇక్కడి కళాకారులకు ప్రాధాన్యతను ఇవ్వడంలేదు. ఇతర జిల్లాల్లో, రాష్ట్రాల్లో జరిగే ఉత్సవాల్లో స్థానిక కళాకారులతో పాటు బయటవారికి అవకాశం కల్పించడాన్ని తప్పనిసరి చేయడం జరుగుతుంది. అయితే విశాఖ జిల్లాలో జరుగుతున్న ఉత్సవాలలో మాత్రము కళాకారులకు కాని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహకులకు గాని అవకాశం కల్పించడంలేదు. ఈ కారణంగా అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి. స్థానికంగా ఉండే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహకుల ఆధ్వర్యంలో ఇక్కడ జాతీయ, రాష్ట్రస్థాయి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇటువంటి వారిని భాగస్వామ్యం చేయకుండా ఇతర జిల్లాల నుంచి వలసవచ్చిన అధికారులు, సాంస్కృతిక కార్యక్రమాల మీద అనుభవం లేని వ్యక్తులకు నిర్వహణ బాధ్యతలను అప్పగించడం వలన స్థానికంగా ఉండే కళాకారుల ప్రతిభను వారు గుర్తించలేకపోతున్నారు. కొంతమంది అధికారులు కళాప్రదర్శనల ఎంపికలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం, బినామీ ఈవెంట్ మేనేజర్లను ప్రవేశపెట్టి వారితో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తద్వారా లక్షలాది రూపాయలు ప్రక్కదోవ పడుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. కాబట్టి పూర్వములోవలే ఉత్సవాల్లో పాల్గొనే కళా కారులు, నిర్వాహకుల ఎంపికను నిర్ణయించేలా స్థానిక కళాసంస్థల నిర్వహకులు, కళాప్రముఖులతో కూడిన కమిటీని పునరుద్ధరించవలసినదిగా కోరుచున్నాము. దీనివలన ఎంపిక ఖచ్చితంగా జరిగే అవకాశాలుంటాయి. స్థానిక ప్రతిభకు, ఆలోచనలకు ప్రాధాన్యతను ఇచ్చినట్టు అవుతుంది. ఈ కళా ప్రదర్శనల ఎంపిక నిర్ణయాన్ని ఒకరిద్దరు అధికారులకు అప్పగించడం వలనే బినామీ ఈవెంట్ మేనేజర్‌లు ఈ అధికారుల తరపున అవతారమెత్తుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు తమకు అన్నివిధాలా అనుకూలంగా ఉండే కళాకారులకే అవకాశాలు ఇస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రేతర ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులకు లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. కాని ఇక్కడి కళాకారులకు ఉచితంగా ప్రదర్శనలివ్వాలని అధికారులు ఒత్తిడి తెచ్చుస్తున్నారు. ఇదెక్కడి న్యాయం! వీటిని పరిగణలోకి తీసుకుని స్థానిక కళాకారులకు తగిన గుర్తింపు ఇవ్వవలసినదిగా డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో ఈనెల 28 నుంచి 3రోజులపాటు జరిగే విశాఖ ఉత్సవ్‌ను అడ్డుకుంటామని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

## నృత్య పోటీల్లో ఉదయ్ శంకర్‌కు 'యంగ్‌టాలెంట్' అవార్డు

విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం సౌత్ జోన్ కల్చర్ సెంటర్ కూచిపూడి నృత్యానికి అందిచనున్న యంగ్ టాలెంట్ అవార్డుకు పాట్నూరు ఉదయ్‌శంకర్ ఎంపికయ్యారు. ఈ మేరకు సిరిపురం ప్రముఖ హోటల్లో అంభికేశ్వర కూచిపూడి డాన్స్, మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో గురువు పి.విజయభరణి శంకర్ మాట్లాడుతూ విశాఖలో నాలుగు తరాలుగా 90సంవత్సరాల నుండి సాంస్కృతిక నృత్యాలపై తర్ఫీదు ఇస్తున్నామన్నారు. ఈ నెల 23న తంజావూరులో జరగనున్న ఈ అవార్డుకు తన విద్యార్థి కుమారుడు ఉదయ్ ఎంపిక కావడం ఆనందదాయకమన్నారు. సౌత్ రాష్ట్రాలలో కూచిపూడి నృత్యంగానూ ఆంధ్రా నుండి కేవలం ఇద్దరు మాత్రమే మహిళ, పురుషుల విభాగం నుండి ఇద్దరు మాత్రమే వెళ్తున్నారని అన్నారు.

## తూర్పులో వైసీపీ నేతల క్రిస్మస్ సంబరాలు

విశాఖపట్నం: తూర్పు నియోజకవర్గంలో వైఎస్ ఆర్‌సీపీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడులకు నిర్వహించ నున్నట్లు మాజీ కార్పొరేటర్ నడింపల్లి కృష్ణంరాజు తెలిపారు. మంగళవారం మద్దిలపాలెం, పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్‌ఆర్‌పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఈ నెల 23వతేదీన చినగదిలి సాయిబాబాగుడి ఎదురుగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. తూర్పు నియోజకవర్గంలో వున్న 13వార్డుల వైఎస్‌ఆర్ శ్రేణులు ఈ సంబరాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యారకమంలో 250మంది ఫాస్టర్లు, చర్చి ఫాదర్లను వారి సేవలను గుర్తించి శాలువా, మెమోంటోలను సత్కరించనున్నట్లు అన్నారు.

ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, తైనాల విజయకుమార్, మళ్ళ విజయప్రసాద్ హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మొల్లి అప్పారావు, పేర్ల విజయచందర్, పాత్రుడు, ఆదినారాయణ, మూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



**దొండపర్తి, శ్రీసూర్య జంక్షన్ దరి, పరదేశమ్మ ఆలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 15వవార్డు, 31వవార్డు, 44వ వార్డులలో ప్రజల సమస్యలను ఎమ్మెల్యే వాసుపల్లి అడిగి తెలుసుకున్నారు. చుక్కా గోవింద్‌రెడ్డి కుటుంబానికి వాసుపల్లి గణేష్‌కుమార్ చంద్రన్న బీమా క్రింద రూ.2లక్షలు చెక్కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో జోన్-2, జోన్-4 నల్లనయ్య, రమణమూర్తి ఏపిఆర్వో మస్తాన్‌బీ, 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, నాగేంద్ర, చిన్నకుమార్, పి.లక్ష్మీ శివప్రసాద్, కోటేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శంకరరావు, వెంకన్న, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.**

## డిసిఐ ప్రవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

### నేటి నుండి మూడురోజులు సమ్మెను జయప్రదం చేయండి

విశాఖపట్నం : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డిసిఐ)లోని మొత్తం వాటాలను ప్రయివేటు వ్యక్తులకు అమ్మాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నేటి నుండి మూడురోజులు సమ్మె చేయాలని డిసిఐ నాన్ ఎగ్జిక్యూటివ్ ఎంప్లాయీస్ యూనియన్(సిఐటియు) పిలుపు నిచ్చింది. ఈ సమ్మెలో ఆఫీస్ సిబ్బందితోపాటు డ్రెడ్జర్స్‌పై పనిచేసే క్రూ కూడా పాల్గొంటారని పార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా పిలుపునిచ్చింది. డిసిఐ ప్రైవేటీకరించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో తన భవిష్యత్ ఏమౌతుందోనని మనస్తాపానికి గురై పర్మినెంట్ ఉద్యోగి ఎన్.వెంకటేష్ ఈ నెల 4వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే చర్యలు చేపట్టక పోవడం చూస్తే బిజెపి ప్రభుత్వానికి కార్మికులు పరమావదిగా పెట్టుకున్నట్లుగా వున్నది.

## కవి సమయం

### 'ధరలు ధరువు'

సరైనదా...? సరికానిదా...?
ధరలు ధరువు బరువనీ...
దినం వారి జీవనలో, కూలివాళ్ళు యెలాగనీ...? "స"
ఏమియా పాలననీ....
సర్కారులు దిగజారుడు తనమనీ...
అడకత్తిరి నొక్కుల్లో, కూలివాళ్ళు జనమనీ...
పుష్టిగ తిండికి నోచుకోలేరనీ... "స"
భాగ్యాలు పుడమిన ఇలాగే మనీ...
సిరిభారతి నేలన యిలాగేలనీ...
పందెంలా పోట్లాటలు పదవులకే...
ఎంతైనా ఖర్చుకి వుందనీ... "స"
దోపిడి వర్గానికి రాజ్యమా...?
బుర్లకొట్టి సంపాదన న్యాయమా...?
ఏమేమి చెపుతారు కాలయాపనా...?
చెప్పినవి యెంతొరకు జరిగెననీ...? "స"
బజారు సంచికి డబ్బేమిన్నా...
ధనమున్న వారికి గొప్ప కాదు, సుమా...
ఒక్కరైన బిడ్డకు - తిండెంతుంది?
తిండిలోన సత్తువే - లేదంటుంది? "స"
ఎన్నెన్నో చూస్తేనే -కడుపు నిండునా...?
కడుపు నిండే రోజులు - ఎప్పుడొచ్చునా...? "స"

... రచయిత
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

మాసం : ధనుర్మాస ; తిథి :విదియ మ.3.11; పూర్వాషాడ మ.12.01; వ.రా.8.51ల 10.31. | బుధవారం 20-12-2017

**మేషం** : జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. కోళ్ళ, గొర్రె, పాడి పరిశ్రమ రంగాలలో వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది. **వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు. **మిథునం** : చిట్స్, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. **కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందు లెదుర్కో వలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం. **సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదిం పులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి. **కన్య** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ సంతానం విద్య, వివాహ విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే అస్కారం ఉంది. స్త్రీలకు ఆరో గ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం. **వృశ్చికం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహకారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం. **ధనుస్సు** : మీరంటే అందరికీ గౌరవం ఏర్పడుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం ఆర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు. **మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కాను కలు, శుభాకాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపు నపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం. **కుంభం** :భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభా షించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం. ఏదైనా స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరి కొంత కాలం వాయిదా వేయడం మంచిది. **మీనం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపార స్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగు మతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసి వస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.



## లక్ష్మీదేవిని పూజిస్తే.. శుక్రగ్రహ దోషాలు తొలగిపోతాయట!

### సంకీర్తన

జీవితంలో కొన్ని సమస్యలకు పరిష్కారాలు వేరే కావచ్చు. అయితే మరికొన్ని సమస్యలకు అవసరాలకు డబ్బే ప్రధానం. ధనానికి ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు, దారిద్ర్యంతో కష్టాలు అనుభవిస్తుంటే.. ఇక ఆలోచించ కుండా శుక్రవారం మహాలక్ష్మీదేవిని పూజిం చాల్సిందే.

ఆ తల్లి కటాక్షం కావాలంటే అంకితభావంతో కూడిన పూజాభిషేకాలు జరపవలసి వుంటుంది. శుక్రవారం రోజున భక్తిశ్రద్ధలతో సేవించవలసి వుంటుంది.

అందువలన అమ్మవారు ప్రీతి చెందుతుందనీ, ఫలితంగా దారిద్ర్యం తొలగి పోయి సంపదలు ప్రసాదించబడతాయని పురోహితులు అంటు న్నారు. అంతేకాదు అమ్మవారిని అర్చించడం వలన శుక్ర గ్రహ సంబంధమైన దోషాలు కూడా తొలగిపోతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబు తున్నాయి.

అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తికాకపోవడం, అవమానాలు ఎదురుకావడం, అనారోగ్యం వంటివి శు క్రగ్రహ దోషంతో ఏర్పడుతాయి. అందుచేత శుక్రగ్రహ దోషాలను తొలగించుకోవాలంటే..

లక్ష్మీపూజ తప్పనిసరి అని పండితులు అంటున్నారు. అందుచేత శుక్రవారం రోజున ఉపవాస దీక్షను చేపట్టి, అమ్మవారి ఆలయంలో...

ప్రదక్షిణలు చేయడం వలన ... పూజాభిషేకాలు జరపించడం వలన ఆశించిన ఫలితం లభిస్తుందని వారు సూచిస్తున్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి.
AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
98487 31118

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

## సిపిఎం మండల అధ్యక్షునిగా చిరంజీవి

రోలుగుంట : సిపిఎం మండల కార్యవర్గం ఏకగ్రీవం అయినట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గం సభ్యుడు డి.సత్తిబాబు తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి లోకనాథం ఆదేశం, మండలంలో గల కార్యకర్తల ఆమోదం మేరకు పార్టీ అధ్యక్షుడిగా ఈరెల్లి చిరంజీవి, మరో ఏడుగురు కార్యవర్గం సభ్యులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.

## రూ.13లక్షలతో క్రీడా మైదానం అభివృద్ధి

యలమంచిలి రూరల్ : పట్టణంలోని రాజీవ్‌గాంధీ క్రీడా మైదానానికి ముంపు సమస్య తీరనుంది. సుమారు రూ.13లక్షలతో మైదానం ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ చినుకు పడితే చెరువును తలపించేది. రోజుల తరబడి నీరు నిలిచిపోతుండటంతో క్రీడలకు అంతరాయం కలిగేది. మైదానం చాలా ప్రాంతం లోతట్టుగా ఉండటంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో పాలకులు ప్రత్యేక దృష్టిసారించారు.

పదమూడు లక్షల వెచ్చించి లోతట్టు ప్రాంతాన్ని, గ్రావెల్, క్రషర్, బుగ్గితో లెవెల్ చేయడంతో పాటు మైదానాన్ని తీర్చిదిద్దే పనులను అధికారులు ప్రారంభించారు.

## 18 ఏళ్లు దాటిన హిజ్రాలకు రూ.1500 పింఛన్



తెలుగుదేశం పార్టీకి నర్సీపట్నం నియోజకవర్గ హిజ్రాలు మద్దతు

నర్సీపట్నం : హిజ్రాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెలకు రూ.1500 పింఛన్, ఇంటి స్థలం ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ నందు నిర్ణయం తీసుకోవడం జరిగిందని విశాఖజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి) అన్నారు. మంగళవారం నర్సీపట్నం నియోజకవర్గ హిజ్రాలను కలిసి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయంపై అభిప్రాయం తెలుసుకునేందుకు వెళ్లారు.

ఈ సందర్భంగా పలువురు హిజ్రాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మమ్మలను గుర్తించి పింఛన్, ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. మేము ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు. ఇంకా మాకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటరు కార్డు ఇప్పించాలని కోరారు.

### దివ్యాంగులలో ఫిజియోథెరపి వలన మంచి ఫలితాలు

**ఎంఇఒ అప్పారావు**

రావికమతం : దివ్యాంగులలో ఫిజియోథెరపీ వలన మంచి ఫలితాలు వస్తున్నాయని ఎంఇఒ కాగిత అప్పారావు అన్నారు. భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులతో మాట్లాడారు. సర్వశిక్షా అభియాన్ ద్వారాఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను దివ్యాంగులకు అందజేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డా.అర్చన, జెఇఆర్‌టిలు మహాలక్ష్మినాయుడు, జగన్నాధనాయుడు, సీఆర్పీలు రామారావు, శ్రీనివాసరావు, దివ్యాంగులు పిల్లలు తల్లిదండ్రుల పాల్గన్నారు. కాగా ఫిజియోథెరపీ వలన మా పిల్లల్లో మంచి మార్పులు వస్తున్నాయని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## చమ్మచింత ఘటనపై వాస్తవలు తెలుసుకోవాలి

**సర్పంచ్ కొండతల్లి**

నాతవరం : చమ్మచింత గ్రామంలో భవానీ అనే మహిళ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై వాస్తవాలు తెలుసుకొని సిపిఐ నాయకులు మాట్లాడాలని సర్పంచ్ కొండతల్లి, గ్రామ దళిత నాయకులు అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన చేసుకొని వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాల్సిన సిపిఐ నాయకులు అందరూ భిన్నంగా వాస్తవాలను పక్కన పెట్టి నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరైంది కాదన్నారు. గ్రామంలో ఇంటి స్థలం తగాదాలో అనేక సార్లు పోలీసులు చుట్టూ తిరిగిన సంగతి మండల సిపిఐ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులు చమ్మచింత గ్రామంలో సాయంత్రం 5 గంటలకు విచారణకు వస్తే అర్ధరాత్రి వచ్చారని అసత్య ప్రచారం చేయడం భావ్యం కాదన్నారు. గ్రామ సమస్యలను తెలుసుకొని సిపిఐ నాయకులు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. గ్రామంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రకటనలు చేస్తే వారికి ఉనికిని దెబ్బతీసుకోవడమేనన్నారు. ఇంటి తగాదాను సివిల్ తగాదాగా మార్చి ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉదన్నారు. గ్రామాల్లో భయాందోళనకు గురి చేసే విధంగా ఉన్న ఈ సంఘటన వెనుక ఎంత మేర వాస్తవాలు ఉన్నాయో గమనించాలని సర్పంచ్ కోరారు. సర్పంచ్‌తో పాటు వైసిపి నాయకులు అమ్మన్నతో గ్రామ దళిత నాయకులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల ఉల్లంఘటన, లైంగిక దాడులను అరికట్టాలి


విద్యార్థులకు వివరిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : బాలల అమాయకత్వం, బలహీనత, అనుభవలేమి, బెదిరింపుకు ంగే లక్షణాలన్నింటినీ ఆసరాగా తీసుకొని బాలలపై విభిన్నరీతుల్లో సహజంగానే హక్కులు ఉల్లంఘనలు జరుగుతున్నాయని సమీక్షలో గుర్తించారు. మంగళవారం మండలంలో వేములపూడి గ్రామంలో విద్యార్థులతో బాలల లైంగిక వేధింపులపై సమీక్ష నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రొటక్షన్ చైల్డ్ గ్రూపు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సౌజన్యంతో మహిళా జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాఫ్ నర్సీపట్నం డివిజన్ ప్రతినిధి బికెఎం.హిల్డెన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో బాలలపై లైంగిక వేధింపులు, లైంగిక దోపిడి, లైంగిక దాడుల సంఖ్య పెరిగాయన్నారు. దేశంలో బాలలపై హద్దులుమీరి జరుగుతున్న లైంగిక వేధింపుల్లో కొద్ది శాతం మాత్రమే ఫిర్యాదుల వరకు వస్తున్నాయన్నారు.

చాలా సందర్భాల్లో లైంగికంగా వేధించిన వారు కుటుంబ సభ్యుడో లేక దగ్గర బంధువో లేదా పరిచయం ఉన్న వ్యక్తి కావడంతో ఎక్కువ ఫిర్యాదు చేయడం లేదన్నారు. ఒక సర్వే ద్వారా గమనించిన ప్రకారం 53శాతం బాలలు ఒకటి లేదా అంతకంటే ఎక్కువశాతం వారి జీవిత కాలంలో వేధింపులకు గురవుతున్నప్పటికీ ఫిర్యాదుల విషయంలో బాధితులు గానీ, వారి తల్లిదండ్రులుకానీ ముందుకు రాకుండా ఉండిపోతున్నట్లు సర్వేలు స్పష్టం చేస్తున్నామన్నారు.

బాలల పై లైంగిక దాడులు జరిగిన తర్వాత మనం వారికి న్యాయసహాయం చేసే కంటే లైంగికంగా హక్కుల ఉల్లంఘటనలు జరగక ముందే మనం బాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమీక్ష అనంతరం బాలల హక్కులపైన, లైంగిక వేధింపులపై నివారణ చర్యలు గురించి కొన్ని ప్రశ్నలతో కూడిన నివేదికను తయారు చేశారు. ఈ నివేదికను రాష్ట్ర జాతీయ బాలల హక్కుల కమిషన్లకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### త్వరితగతిన మరుగుదొడ్లు పూర్తి చేయాలి

కొయ్యూరు : మండలంలో వీలైనంత త్వరగా మరుగుదొడ్లు ప్రతీ ఇంటికి నిర్మించే విధంగా కృషి చేయాలని సెక్రటరీ, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులకు మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మరుగుదొడ్ల మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో పూర్తయ్యేటట్లు పై చేయి సాధించేలా గట్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, ఇఒపిఆర్‌డి వరలక్ష్మి, సిడిపిఒ గౌతమి, ఆర్‌డబ్ల్యూఎస్ విశ్వతేజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు కుటుంబ స్థాయి నుండి ప్రోత్సాహం అందించాలి

**ఎంపిపి సుకల రమణమ్మ**



మాట్లాడుతున్న ఎంపిపి సుకల రమణమ్మ

నర్సీపట్నం : బాల్యవివాహాల నిర్మూలనకు కుటుంబ స్థాయి నుండి ప్రోత్సహం అందించాలని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. మంగళవారం గ్రామ స్వరాజ్య సమితి ఆధ్వర్యంలో ప్లాన్ ఇండియా మహిత సహకారంతో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎన్.జయమాధవి అధ్యక్షతన స్థానిక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లతో బాల్యవివాహాలు, బాల అక్రమ రవాణా, మాధ్యమిక విద్య, సంబంధిత విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేయాలని, తద్వారా మాతాశిశువుల ఇద్దరు ఆరోగ్యం ఉంటారన్నారు. ఎంపిడిఒ జయమాధమి మాట్లాడుతూ సామాజికంగా మహిళలకు అణిచివేతకు గురికాకుండా మంచి విద్యను అందించాలన్నారు. గ్రామ స్వరాజ్య సమితి సమన్వయకర్త డివై.నాయుడు మాట్లాడుతూ దేశంలో 45 మందికి 18 సంవత్సరాలు నిండకుండానే వివాహాలు జరుగుతున్నాయని, దీని మూలంగా గర్భస్రావాలు, అధికంగా జరిగి ప్రతీ వెయ్యి మందిలో నవజాతి శిశువులు 42 మంది మన దేశంలో చనిపోతున్నారన్నారు. అదే విధంగా ప్రతీ లక్ష మందికి 300 మంది తల్లులు ప్రసవ సమయంలో చనిపోతున్నట్లు తెలిపారు. అదే విధంగా మానవ అక్రమ రవాణా మూలంగా మన దేశంలో ప్రతీ ఎనిమిది నిమిషాలకు ఒక అక్రమ రవాణా జరుగుతుందన్నారు. అక్రమ రవాణాకు గురి అయిన వారిలో 80శాతం మంది లైంగిక పరమైన వృత్తిలోనికి నెట్టబడుతున్నట్లు తెలిపారు. మన దేశంలో దాదాపుగా సంవత్సరానికి 50వేల మంది అక్రమ రవాణాకు గురి అవుతున్నట్లు తెలిపారు. పశ్చిమబెంగాల్ తర్వాత హైదరాబాద్, బెంగుళూరులలో అధిక స్థాయిలో అక్రమ రవాణా సాగుతున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 2157 కేసులు నమోదైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## బోయవాల్మీకులను ఎస్టీలో చేర్చరాదు


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొయ్యూరు : బోయవాల్మీకులను ఎస్టీల్లో చేర్చవద్దంటూ గిరిజన సంఘం నేతలు గోడ పత్రికను ఆవిష్కరించారు. సంఘం నేతలు ఎస్.సూరిబాబు, వై.అప్పలనాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ బోయవాల్మీకులను ఎస్టీలోచేర్చితే గిరిజనులు నష్టపోతారన్నారు. బోయవాల్మీకులను ఎస్టీలో చేర్చే చంద్రబాబు కుతంత్రాలను తిప్పికొడతామన్నారు. గిరిజన ఎమ్మెల్యేలు తమ వైఖరి ఏంటో చెప్పాలన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టకుండా అడ్డుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం కార్యకర్తలు కోటి నూకరాజు, పెంటయ్య, బాలకృష్ణ, కె.చంటిబాబులు పాల్గొన్నారు.

## రైవాడను పరిశీలించిన ఇరిగేషన్ ఎస్ఈ



దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయాన్ని నీటి పారుదల శాఖ ఎస్ఈ పి. శశిభూషణ రావు మంగళవారం పరిశీలించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తరువాత అయన రైవాడ ను క్షుణంగా పరిశీలించి పూర్వాపరాలను సంబందిత అదికారులను అడిగి తెలుసుకున్నారు. వరద నీరు విడుదల చేసే రెగ్యూలేటింగ్ గేట్లను, జలాశయం గట్టు ప్రాంతాన్ని ,విశాఖకు తాగునీరు అందించే కాలువను పరిశీలించారు. అయన వెంట ఇరిగేషన్ ఈఈ బి.మల్లి కార్జునరావు, డిఈఈ ఎం.మాధవి, జలాశయం ప్రాజెక్టు చైర్మన్ బొడ్డు వెంకట రమణ, స్థానిక ఎఈలు సత్యం నాయుడు, కార్తిక్, సత్య ప్రసాదు, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## బోగస్ ప్రవచనాల ప్రసారంపై చర్యకు డిమాండ్

భీమునిపట్నం : ఏ.పి. రాష్ట్ర అర్చక సమాఖ్య ఉపాద్యక్షులు ,ఉతరాంధ్ర వైఖానస మండలి అధ్యక్షులు రొంపిచర్ల.సింగరాచార్యులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి దెబ్బతీసేలా బోగస్ ప్రవచనాల ప్రసారం చేస్తున్న శివశక్తి సాయి టి.వి.చానల్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు రామయణము కల్పితమని,మూడు రకాల వాల్మీకి రామాయణాలను చుశానని, పరిశీలించానని రమణానంద మహర్షి చెబుతున్న బూటకపు మాటలను ఆయన తీవ్రంగా ఖండిచారు.

## రెండవరోజు పారిశుధ్య కార్మికుల సమ్మె సంపూర్ణం

విశాఖపట్నం : 279 జీవో బడా కాంట్రాక్టర్ల వలన పారిశుధ్య కార్మికులకు పని భద్రత ఉండదని జివిఎంసి సొమ్ము లూటీ అవుతుందని మరియు యూజర్ ఛార్జీలు పేరుమీద ప్రజలపై భారాలు పడతాయని అందువలన 279 జీవో రద్దు చేయాలని, ఇతర మున్సిపాలిటీల వలే జివిఎంసి ఉద్యోగులకు ప్రభుత్వమే వేతనాలు చెల్లిస్తే ఆదా అయిన 300కోట్లతో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించి నగరాన్ని అభివృద్ధి చేయవచ్చని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి కంచరపాలెంలో జరిగిన బహిరంగసభలో అన్నారు. జివిఎంసిలోని 8 జోన్స్‌లోని 5236మంది పారిశుధ్య కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. అనకాపల్లిలో సమ్మె చేసి ధర్నా చేసారు. జోన్-2లో ర్యాలీ నిర్వహించారు. 4వ జోన్‌లో ర్యాలీ నిర్వహించి ఊర్వశి జంక్షన్‌లో సభ నిర్వహించారు. భీమిలిలో సమ్మె అనంతరం మినిస్టర్‌గారి క్యాంప్ ఆఫీస్ వద్ద రస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఈ రోజు నగరంలో 5లక్షల కరపత్రాలను అన్ని జోన్లలో ప్రతి ఇంటికి పంచడమైనది.

డిఎంఎగారి హామీలు అస్పష్టం- సిఐటియు సమ్మె కొనసాగిస్తుంది. (1) కార్మికులను తొలగించకూడదని కాంట్రాక్టర్లతో ఎగ్రిమెంట్ చేస్తామన్నారు. (2) చనిపోయిన మరియు అనారోగ్యంతో ఉన్న కార్మికుల వారసులకు ఉపాధి కల్పిస్తామని, (3) శెలవులు అమలు చేస్తామని (4) జీతాలు పెంచితే కాంట్రాక్టర్ల ద్వారా అమలు చేయిస్తామని (5) ఇంజనీరింగు కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు చెల్లింపుకు ప్రభుత్వానికి నివేదిస్తామని (6) పర్మినెంట్ ఉద్యోగులకు జిపిఎఫ్ అమలుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని, (7) 010 వేతనాలు చెల్లింపుపై ప్రభుత్వ అదేశాలు అమలు చేస్తామని మినిట్స్ ఇచ్చారు. వీటిలో వేతన భద్రతపై స్పష్టమైన హామీ ఇవ్వలేదు. పై హామీల సర్క్యులర్లు 2013లో ఇచ్చినా ఇంతవరకు అమలు చేసే దిక్కు లేదు. కావున డిఎంఎగారి వ్రాత మూలక హామీలో స్పష్టతలేని కారణంగా సమ్మె కొనసాగుతుందని వెంకటరెడ్డి అన్నారు.

### జిల్లా కలెక్టర్‌తో

## ఏపీ జన్మభూమి బృందం భేటీ

- మరో వంద ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు
- జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు చేయూత



విజయనగరం : ప్రవాసాంధ్ర ఏపీ జన్మభూమి ప్రతినిధి బృందం మంగళవారం విజయనగరం జిల్లా ఉన్నతాధికార్లతో కలెక్టరేట్ లో భేటీ అయింది.

ప్రవాసాంధ్రుల సహకారంతో జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలపై ఉత్తర అమెరికా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం, ఏపీ జన్మభూమి సభ్యులు పైలా ప్రసాదరావు , పైలా జోగినాయు డులతో కూడిన బృందం విజయనగరం జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ తో విస్తృతంగా చర్చించారు. జిల్లాలో ఇప్పటివరకూ ప్రవాసాంధ్రుల సహకారంతో 20 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతుల భోధన మంచి ఫలితాలను ఇస్తున్నదని కలెక్టర్ వివేక్ యాదవ్ బృందానికి వివరించారు. ఈ కార్యక్రమానికి చేయూతనిచ్చిన ప్రవాసాంధ్రు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో మరో వంద ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ఏర్పాటుకు, సాలూరు, బొబ్బిలి ప్రాంతాల్లో ఐదు అంగన్వాడీ కేంద్రాలు, రెండు శ్మశాన వాటికలను ఆదర్శనీయంగా తీర్చిదిద్దేందుకు ఏపీ జన్మభూమి ద్వారా సహాయం అందించడానికి నిర్ణయించడం జరిగిందని కోమటి జయరాం కలెక్టర్ కు తెలియజేశారు.

ఏపీ జన్మభూమి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాల అమలులో తమ జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ,

సహకారం అందిస్తుందని కలెక్టర్ వివేక్ యాదవ్ వివరిం చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి నాగమణి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రాజగోపాల్, ఏపీ జన్మభూమి సిబ్బంది కుమార్ , ప్రదీప్, వివిధ శాఖల అధికార్లు పాల్గొన్నారు.

# అంతర్ విశ్వవిద్యాలయ టెన్నిస్ పోటీలకు గీతం జట్టు



సాగర్‌నగర్ : తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 23వ తేదీ వరకు జరగనున్న దక్షిణాది రాష్ట్రాల అంతర్ విశ్వవిద్యాలయం పురుషుల టెన్నిస్ పోటీలలో పాల్గొనే గీతం జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. జట్టు కెప్టెన్‌గా నజీర్ అహ్మద్ ఖాన్ వ్యవహరిస్తారని సభ్యులుగా వి.వి.ఎన్.రాహుల్, ఎన్.సాయి సాహిత్, సాయితేజ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.

జట్టు మేనేజర్‌గా జి.శ్రీనివాసు వ్యవహరిస్తారని తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల అందచేత

పెదపూడి : అనపర్తి రామవరం గ్రామంలో సీఎం సహాయనిది నుంచి సుమారు రూ29లక్షల మొత్తాన్ని ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి లబ్ధిదారులకు అందచేసారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సుమారు రూ19.67లక్షల విలువైన చెక్కులను 12మంది లబ్ధిదారులకు ప్రధానమంత్రి చంద్రన్నబీమాలో బాగంగా సుమారు రూ9లక్షల విలువైన చెక్కులను ముగ్గురు లబ్ధిదారులకు ఆయన అందచేశారు.

ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థాన సభ్యులు ఎస్ దేవాధాన రెడ్డి మండల పార్టీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## తాగు, సాగునీరు విడుదలకై
# ఇరిగేషన్ అధికారులతో చర్చలు

యానాం : యానాం, కనకాలపేట, ఫ్రెంచి కెనాల్‌కు పిల్లంక పంట కాల్వ నుండి సాగునీరు విడుదలకై ధవళేశ్వరం ఇరిగేషన్ అధికారులతో ప్రజా పనుల శాఖ అధికారులు సమావేశం నిర్వహించి చర్చించారు. మంగళవారం ధవళేశ్వరం లోని ఇరిగేషన్ అధికారి కార్యాలయంలో ఎస్ఇ ఎస్. కృష్ణారావును, ఇఇ అప్పలనాయుడు, డిఇ పోచారావులను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించి సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులతో సాగు, తాగునీరు సమస్యలపై చర్చించారు. తతక్షణం పూర్తిస్థాయిలో నీరు విడుదలచేయాలని అధికారులను కోరారు. దీనిపై ఇరిగేషన్ అధికారులు స్పందించి పిల్లంక కాల్వపై ఉన్న కోటిపల్లి ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి నీరు విడుదల స్థాయిని పెంచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారన్నారు. గురువారం నాటికి పంట కాలువలు పూర్తి స్థాయిలో నీరు వస్తుందని ఈ పంట కాలువలపై సిబ్బందిని నియమించి మంచినీటి చెరువులకు, వ్యవసాయ భూములకు నీరు పుష్కలంగా అందుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజాపనుల శాఖ ఈఈ రాందాస్, ఏఈ మేడిశెట్టి శ్రీనివాస్, జేఈ దుప్పి బాలరాజు, సీగల్ మేనేజర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి మల్లాడి

యానాం : అంబేద్కర్ నగర్ నుండి మెట్టకూరు మూడు తూముల వరకు కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పరిశీలించారు. మంగళవారం ఉదయం మెట్టకూరు ప్రధాన రోడ్డు మార్గంలోని గృహయజమానులు రోడ్డును ఆక్రమించుకున్న ప్రదేశాలను తక్షణం తొలగించి అధికారులు ఇచ్చిన మార్కింగ్ వరకు రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ నెలాఖరు లోపులో అంబేద్కర్ నగర్ నుండి మెట్టకూరు మూడు తూముల వరకు 68 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. జనవరి 6వ తేదీన భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు యానాం ప్రజాఉత్సవాలు, ఫలపుష్ప ప్రదర్శన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నారన్నారు. పట్టణ ప్రాంతంలోని రోడ్డు అభివృద్ధి పనులన్నీ త్వరిత గతిన పూర్తి చేసేలా ప్రజా పనుల, మునిసిపల్ శాఖ అధికారులు సత్వరం చర్యలు చేపట్టాలన్నారు.

అలాగే, శాయ్ స్పోర్ట్ వంటశాలను ఆయన పరిశీలించారు. ఈయనవెంట ప్రజా పనుల శాఖ ఏఈ అమీర్ హుస్సేన్, జేఈ కాళహస్తి జ్యోతిరాజు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

తాళ్లరేవు : మండలంలోని పటవల పంచాయితీ కొత్తూరు మహలక్ష్మమ్మ ఆలయం వద్ద క్రిస్టియన్ మెడికల్ సెంటర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని పటవల సర్పంచ్ బీర మాలయ్య ప్రారంభించారు. వైద్యులు రాబర్ట్ ప్రసాద్ పర్యవేక్షణలో 130 మందికి నేత్ర పరీక్షలు చేశారు. వారిలో 40 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ దేవదాసు, ఫార్మాసిస్ట్ సిహెచ్ వర్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖలో ఆటా మెడికల్ క్యాంప్ సక్సెస్



విశాఖపట్నం: అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) రెండు తెలుగు రాష్ట్రాల్లో వరుసగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా విశాఖపట్నంలో మెడికల్ క్యాంపుతో పాటు స్వచ్ఛందంగా సామాజిక సేవలు అందించింది. ఆటా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెడికల్ హెల్త్ క్యాంపు సక్సెస్ అయింది. 200 మందికి పైగా పేషెంట్లకు ట్రీట్‌మెంట్ చేసి మెడిసిన్ అందజేశారు. అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు వైద్యులు సూచించారు. కొందరు చిన్నారులకు ఆట వస్తువులు అందజేసి వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. హెల్త్ క్యాంపులో స్థానికులు అడిగిన సందేహాలు విని డాక్టర్లు పలు సూచనలు, సలహాలిచ్చారు. కాగా, ఇటీవల తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడ్కల్ గ్రామంలో మెడికల్ క్యాంపునకు విశేష స్పందన వచ్చింది. అదే విధంగా జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం చిన్నఆముదాలపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆటా బృందం నిర్వహించిన విషయం తెలిసిందే.

# ఈనెల 24నుండి 2018 జనవరి 7వ తెదివరకు

### యోగా ఉపాధ్యాయ శిక్షణాశిబిరం



సింహాచలం : సింహాచలం దేవస్థానము, యోగభారతి ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 24నుండి 2018 జనవరి 7వ తెదివరకు అంటే 15రోజులపాటు యోగా ఉపాధ్యాయ శిక్షణాశిబిరం జరుగనున్నట్లు కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుతరామచంద్రమోహన్, యోగభారతీ అధ్యక్షులు పైడం నాయుడు తెలిపారు. అందరికి యోగా నేర్పాలనే ముఖ్యఉద్దేశంతో యోగా ఉపాధ్యాయ శిక్షణాశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షులు తెలిపారు. యోగా ఉపాధ్యాయ శిక్షణాశిబిరం ప్రతిరోజూ ఉదయం గం.5లనుండి గం .7ల వరకు యోగా శిక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. సహజ రూపం ఏమిటో, నీ వాస్తవ స్వభావం ఏదో తెలుసుకోడానికి...హిమాలయాల దాకా వెళ్లాల్సిన పన్లేదు, గురువుల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సిన అవసరం లేదు, గూగుల్ సెర్చింజన్ గోలే అక్కర్లేదు. ఐదారేళ్ల పిల్లల్ని గమనిస్తే చాలు. నీ ప్రశ్నకు సమాధానం దొరికిపోతుంది. ఆ పసివాళ్లని చూడండి! బుల్లిబుల్లి అడుగులేస్తూ ఇల్లంతా పరిగెడతారు. ఆడుతూ పాడుతూ జానెడంత నడుమును చక్రంలా తిప్పేస్తారు. ఏ మాత్రం కష్టపడకుండా విల్లులా ఒంగిపోతారు. చేతులతో పాదాల్ని సునాయాసంగా పట్టుకుంటారు. ఆ మొహంలో మహా నిర్మలత్వం! బొమ్మల కోసమో, బిస్కెట్ల కోసమో మారాం చేసినా అదీ కాసేపే! మరునిమిషమే హాయిగా నవ్వేస్తారు. వాళ్లకి ద్వేషం తెలియదు, అసూయ తెలియదు. స్వార్థం తెలియదు. అది నిత్య యోగస్థితి! ఒకప్పుడు, నువ్వూ ఇలానే ఉండేవాడివి. నీ స్వభావమూ దాదాపుగా అదే. నీ శరీరంలోని అనారోగ్యాల్నీ, నీ మనసులోని జాడ్యాల్నీ శుభ్రంగా తొలగించుకుంటే మిగిలేది పసిపాప లాంటి, ఆ నువ్వే. ఆ చెత్తంతా వదిలించుకోడానికి ఒకటే మార్గం యో...గా అని ఆయన తెలిపారు.

# పోలీసుల ఆధ్వర్యంలో వైద్య శిబిరంకు భారీ స్పందన

కొయ్యూరు : మండల కేంద్రంలో అత్యంత మారుమూల పంచాయతీ బూదరాళ్ల పంచాయతీ గరిమండ గ్రామంలో కొయ్యూరు, మంప పోలీసుల ఆధ్వర్యంలో క్షేమదాయిని అనే పేరుతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గిరిపుత్రుల ప్రాణదాత అయిన శిబిరానికి గిరిజనులు సుమారు 500 మంది వచ్చి వైద్య పరీక్షలు చేసుకున్నారు. విశాఖపట్నం, తరగపువలసకు చెందిన అనిల్‌నిరుకొండ హాస్పటల్‌కు చెందిన వైద్యులు మేజర్ డాక్టర్ జెఎన్.ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు అందక చాలా మంది రోగులు వ్యాధి బారి పడుతున్న వారికి పోలీసులు మంచి ఆలోచనతో ఈ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ప్రసాద్ తెలిపారు. దైరాయిడ్, క్యాన్సర్, రక్తమార్పిడి వంటి వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు చేస్తామని, రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ



వైద్య శిబిరానికి హాజరైన గిరిజనులు



మాట్లాడుతున్న సిఐ

కార్యక్రమానికి డాక్టర్ హరికృష్ణ(జనరల్ మెడిసెన్), డాక్టర్ రంజిత్(సర్జన్), డా.హేమమాధురి(గైనకాలజిస్ట్), డాక్టర్ సంధ్య,గైనిక్, పుష్పేంద్ర(జు.డా), డాక్టర్ సిద్దార్థ,, కొయ్యూరు వైద్యాధికారి ప్రసన్న, పద్మప్రియ వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారందరికి కొయ్యూరు సిఐ పివిబి.ఉదయ్‌కుమార్ భోజన ఏర్పాటు చేశారు. మారుమూల ప్రాంతం వైద్య సిబ్బంది తీసుకువచ్చి వైద్య శిబిరం నిర్వహించినందుకు కొయ్యూరు సిఐ, కొయ్యూరు ఎస్సై రుగ్మంధరావు, మంప ఎస్సై శ్రీనివాసరావు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసిపి మండల అధ్యక్షురాలు అరుణ మృతి



నర్సీపట్నం : నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామానికి, వైసిపి మండల మహిళా అధ్యక్షులు గొంప అరుణ మంగళవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందారు. లోబిపి కారణంగా ఈమె మృతి చెందినట్లు భర్త తెలిపారు. అరుణ మృతితో ధర్మసాగరం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ ఆమె మృతదేహాన్ని సందర్శించి కుటుంబాన్ని ఓదార్చురు.

# వైయస్.జగన్ పాదయాత్ర 500 కిలోమీటర్ల విజయంపై సత్యదేవునికి పూజలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో వైయస్ ఆర్ సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర 500 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త పర్వత. పూర్ణచంద్రప్రసాద్ పిలుపు మేరకు అన్నవరం సత్యదేముని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.అన్నవరం వైసిపి నాయకులు, కొండపల్లి. అప్పారావు, రాయవరపు.భాస్కరరావు, ఎస్.కుమార్ రాజా, తాడి.సత్యనారాయణ. బిఎస్వీ. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జగన్ జరుపుతున్న పాదయాత్ర మరింత విజయవంతం కావాలని., అందుకు తగిన శక్తి సామర్ధ్యములు ఆయనకు కలుగజేయాలని సత్యదేముని ప్రార్ధించినట్లు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# 84 కిలోల గంజాయి పట్టివేత




కాకినాడ : అక్రమంగా తరలిస్తున్న రూ.8.40 లక్షల విలువైన గంజాయిని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నట్లు రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్ భగవత్ తెలిపారు. సోమవారం భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భువనగిరి డీసీపీ రామచంద్రారెడ్డితో కలిసి వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగరంలోని కృష్ణానగర్‌కు చెందిన చెందిన బీరక ప్రకాష్ (26), విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం మండలం గబ్బడ గ్రామానికి చెందిన పోలుపర్తి సత్తిబాబు(42) మారుతీ వ్యాగనార్ కారు (ఏపీ11ఆర్3131)లో 16 ప్యాకెట్లలో ఉన్న 84 కిలోల గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారు. ముందస్తుగా అందిన సమాచారంతో చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద కారును ఆపి తనిఖీ చేయగా గంజాయి దొరికింది. గంజాయితో పాటు కారును సీజ్ చేశారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి విచారించగా రాజశేఖర్ అనే వ్యక్తి నుంచి వీరు కొనుగోలు చేసినట్లు వారు చెప్పారు. ముఠా పూర్వాపరాలు, వారు ఎక్కడ నుంచి తెచ్చి ఎక్కడ అమ్ముతున్నారో వాటిపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామని సీపీ వెల్లడించారు. నిందితులు గతంలో ఈ దందా చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో చౌటుప్పల్ ఏసీపీ రమేష్, సీఐ నర్సింహ పాల్గొన్నారు. సోమవారం నిందితులను రామన్నపేట కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో వారిని నల్గొండ జైలుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీస్ఇన్‌స్పెక్టర్ నర్సింహ పేర్కొన్నారు.

# ఇంటింటికి వెళ్లి ఓటర్లు నమోదు చేయాలి

### రెవిన్యూ డివిజనల్ అధికారి కె సూర్యారావు

నర్సీపట్నం : ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను అనుసరించి బూతు స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి జాబితాను సరి చూడాలని డివిజన్ ఎన్నికల అధికారి అయిన డివిజనల్ రెవిన్యూ అధికారి కె.సూర్యారావు ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బిఎల్వోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల జాబితా ప్రకారం అందులో చేరికలు తొలగింపులను నమోదు చేయాలన్నారు. ఎలక్షన్ కమిషన్ చేసిన ప్రొఫార్మా లను గూర్చి వివరించారు. ప్రొఫార్మా-1లో ఇంటిలో గల వోటర్ల వివరాలను నమోదు చేయాలన్నారు. కొత్తగా చేరిన వారిని నమోదు చేస్తూ, ఇల్లు మారిన వారిని, వలస వెళ్లిన వారిని, చనిపోయిన వారిని వాటికి సంబంధించిన ప్రొఫార్మా లలో నమోదు చేస్తూ ప్రొఫార్మా-1 లో కూడా నమోదు చేయాలన్నారు. ప్రొఫార్మా 2 లో కొత్తగా చేరిన వారిని అనగా వేరొక చోట నుండి వచ్చిన వారిని నమోదు చేయాలన్నారు. ప్రొఫార్మా 3 లో కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారిని, 4 ప్రొఫార్మా లో ఇక్కడ ఓటు హక్కు కలిగి విదేశాలలో ఉంటున్న వారిని 5 ప్రొఫార్మా లో విదేశాల్లో ఉండి కొత్తగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకున్న వారిని నమోదు చేయాలన్నారు. 6 ప్రొఫార్మా లో కేంద్రం వివరాలు, 7 ప్రొఫార్మాలో పోలింగ్ కేంద్రాన్ని మార్చవలసి ఉన్నట్లయితే సదరు వివరాలను నమోదు చేయాలన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యారావు

అమలులో ఉన్న 8, 8ఎ, 6, 6ఎ, ప్రొఫార్మా లలో నింపి, పై ప్రొఫార్మా లలో కూడా నమోదు చేయ వలసి ఉంటుందన్నారు. ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా తయారు చేయడానికి వెయ్యి మంది జనాభాకు 650 నుండి 800 వరకు , 1050 మంది మహిళలు ఉండవచ్చని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉంటే సదరు పోలింగ్ కేంద్రాలకు చెందిన పర్యవేక్షకులను సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో తాసిల్దార్ లు అంబేద్కర్, కనకారావు, డిటి ప్రసాదరావు ఎలక్షన్ తాసిల్దారు లక్ష్మీ ,మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల నియోజకవర్గ పరిధిలోని మండలాల బీఎల్వోలు అయిన వీఆర్వోలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ కుంబ్లేకు 'కోచ్ ఆఫ్ ద ఇయర్' అవార్డు



బెంగళూరు: టీమిండియా మాజీ కోచ్ అనిల్ కుంబ్లే 'కోచ్ ఆఫ్ ద ఇయర్' అవార్డు అందుకున్నారు. సోమవారం స్పోర్ట్స్ రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ బెంగళూరు (స్వాబ్) ప్రకటించిన అవార్డుల్లో కుంబ్లేకు కోచ్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కింది. 2016, జులై నుంచి ఈ ఏడాది మార్చి వరకు కుంబ్లే పర్యవేక్షణలోని భారత్ జట్టు వరుసగా ఐదు టెస్టు సిరీస్‌లో ఘన విజయాలు సాధించడంతో ఈ అవార్డును అతనికి అందజేస్తున్నట్లు స్వాబ్ ప్రకటించింది. ఈ మేరకు సోమవారం నగరంలోని తాజ్ వివంతాలో ఏర్పాటు చేసిన అవార్డుల కార్యక్రమంలో భారత మహిళా హాకీ జట్టు కోచ్ హరేందర్ సింగ్ చేతుల మీదుగా అనిల్ కుంబ్లే అవార్డును అందుకున్నారు.

అవార్డు స్వీకరణ అనంతరం కుంబ్లే మాట్లాడుతూ.. ఇదొక గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపాడు. 'కర్ణాటక రాష్ట్రంలో ఉన్న టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించడంలో స్వాబ్ ఎప్పుడూ ముందుంటుంది. మీ సహకారం లేకపోతే.. నా క్రికెట్ కెరీర్ ఆరంభంలోనే అవార్డులను దక్కించుకునేవాడిని కాదేమో. ఇప్పుడు నా ముందు కూర్చున్న చాలా మంది స్పోర్ట్స్ జర్నలిస్టులు నాకు సుదీర్ఘకాలంగా తెలుసు. నా స్కూల్ క్రికెట్ నుంచి నా కెరీర్ రిటైర్మెంట్.. తర్వాత కోచ్ బాధ్యతలు ఇలా అన్ని సమయాల్లోనూ వారు నా గురించి వార్తలు రాశారు. ఈ మీ ప్రోత్సాహం మరువులేనిది.. ఇకపై కూడా కొనసాగుతుందని ఆశిస్తున్నా' అని కుంబ్లే పేర్కొన్నాడు.

**అవార్డుల విజేతల పేర్ల జాబితా..**

బెస్ట్ స్పోర్ట్స్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ (పురుషులు): సునీల్ ఛెత్రి

బెస్ట్ స్పోర్ట్స్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ (మహిళలు): అదితి అశోక్ టీమ్ ఆఫ్ ద ఇయర్: బెంగళూరు ఎఫ్‌సీ కోచ్ ఆఫ్ ద ఇయర్: అనిల్ కుంబ్లే

లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డు: ఎమ్‌పీ గణేశ్

బెస్ట్ జూనియర్ స్పోర్ట్స్ పర్సన్ ఆఫ్ ద ఇయర్(పురుషులు): అర్జున్ మైనీ

బెస్ట్ జూనియర్ స్పోర్ట్స్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ (మహిళలు): దామిని గౌడ

అసోసియేషన్ ఆఫ్ ద ఇయర్: కర్ణాటక బ్యాడ్మింటన్ అసోసియేషన్

## డ్రెడ్జింగ్‌లో పెట్టుబడులు ఉపసంహరించొద్దు..

- ప్రైవేట్ రంగ ప్రవేశం అవివేకం
- ప్రశ్నార్థకంకానున్న కార్మికుల భవిత
- రాజ్యసభలో విజయ సాయిరెడ్డి వినతి



న్యూఢిల్లీ : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) నుంచి పెట్టుబడుల ఉపసంహరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయ సాయిరెడ్డి కేంద్రాన్ని కోరారు. మంగళవారం రాజ్యసభ జీరో అవర్లో ఈ అంశాన్ని లేవనెత్తిన ఆయన.. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ నుంచి పెట్టుబడులు ఉపసంహరణ అవివేకమని వ్యాఖ్యానించారు.

డ్రెడ్జింగ్ రంగంలో ప్రైవేటు రంగం ప్రవేశిస్తే తీవ్ర పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు.

డీసీఐని ప్రభుత్వం విక్రయిస్తే కార్మికులు రోడ్డున పడతారని, పెట్టుబడుల ఉపసంహరణ ప్రయత్నాలను వెంటనే ఆపాలని, ఈ వవిషయంలో పునరాలోచించాలని నౌకాయాన మంత్రిత్వశాఖను సాయిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ప్రారంభం

**హాజరైన సాంకేతిక విద్య ప్రత్యేక కమిషనర్ పాండాదాస్**



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి అనుబంధంగా 'సైబర్ సెక్యూరిటీ ప్రయోగశాల'ను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ సాంకేతిక విద్య ప్రత్యేక కమిషనర్ జి.ఎస్.పాండాదాస్ మంగళవారం ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. సమకాలీన ఐటి రంగ అవసరాలకు అనుగుణంగా సైబర్ సెక్యూరిటి పై అధ్యయనాలకు ప్రయోగశాల ఏర్పాటు చేయడాన్ని ఆయన అభినందించారు. పరిశ్రమలతో కలిసి విద్యాలయాలు పనిచేయాలని సూచించారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ నూతన అంశాలపై అవగాహనతో పాటు త్వరితంగా ఆకళింపు చేసుకునే నేర్పు ఇంజనీరింగ్ విద్యార్థులు అలవరచుకోవాలన్నారు. గీతం ద్వారా ఇప్పటికే ఎమ్‌టెక్‌లో సైబర్ సెక్యూరిటీ, బిగ్ డేటా వంటి అంశాలపై కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. గీతం ఫిన్‌టెక్ అకాడమి ద్వారా బ్లాక్ చైన్ టెక్నాలజీపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ వెబ్ అప్లికేషన్ హ్యాకింగ్, నెట్‌వర్క్ బేస్డ్ హ్యాకింగ్ వైర్‌లెస్ హ్యాకింగ్, మొబైల్ హ్యాకింగ్ అంశాలపై సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ద్వారా అధ్యయనాలు చేపడతామన్నారు.

కార్యక్రమంలో ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఐటి విభాగం అధిపతి ప్రొఫెసర్ వై.శ్రీనివాస్, యుజిసి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ సిహెచ్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ నాయకత్వంలో పార్టీకి పూర్వ వైభవం





**ద్రోణంరాజు సేవలు నిరుపమానం**

**ద్రోణంరాజుకు ఘన నివాళి**

**పలువురు ప్రముఖుల హాజరు**

విశాఖపట్నం : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి, ఉత్తరాంధ్రలో పార్టీ విస్తరణకు దివంగత ద్రోణంరాజు సత్యనారాయణ చేసిన కృషి అనిర్వచనీయమైనదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి పేర్కొన్నారు. ద్రోణంరాజు సత్యనారాయణ 85వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక పోర్టు కళావాణి స్టేడియంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల హాజరు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘువీరా రెడ్డి మాట్లాడుతూ పార్టీకి ద్రోణంరాజు చేసిన సేవలను కొనియాడారు. సత్యనారాయణ పార్టీని ఏ విధంగా పటిష్టంచేశారో, అందుకు వారుచేసిన కృషి శ్లాఘనీయమని వివరించారు. అలనాడు కాంగ్రెస్ పార్టీ దేశానికి రక్షగా నిలిచి దేశ సేవకు పార్టీ వ్యవస్థాపకులు ప్రాణాలను సైతం బలిదానం చేసిన సంఘటనలు గుర్తుచేశారు. నేటికీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పయనింపజేసేందుకు విశేష కృషి చేస్తున్న విషయాన్ని స్ఫురణకు తెచ్చుకున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో గుజరాత్‌లో బిజెపి ప్రధాన పార్టీగా విశేషంగా గెలిచిందని అనుకుంటున్నారే గానీ మెజారిటీలో కాంగ్రెస్ గట్టి పోటీ ఇవ్వడంతో ఎంతో స్థాయికి దిగజారిందో అందరికీ తెలిసిన విషయేనన్నారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని పొందడం ఖాయమని అన్నారు. ద్రోణంరాజు సత్యనారాయణ కుమారుడు శ్రీనివాసరావు నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు సర్కిల్ దగ్గర ద్రోణంరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, మాజీ మంత్రి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పసుపులేటి బాలరాజు, కోండ్రు మురళి, కాంగ్రెస్ నాయకులు విశ్వప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి, గుంటూరు భారతి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ. 390 కోట్లతో బీచ్‌కోత నివారణ,అభివృద్ధి పనులు

- ప్రపంచ బ్యాంకు నిధులతో తీరప్రాంత కోత సమస్య నివారణకు కృషి
- విపిటి చైర్మన్ ఎంటి కృష్ణబాబు అధ్యక్షతన టెక్నికల్ కమిటీ
- జిల్లా కలెక్టర్, వుడా, వీసీ, జివిఎంసి, పోర్ట్ అధికారులతో పాటు నెదర్లాండ్, అహ్మదాబాద్‌కు చెందిన కన్సల్టెంట్స్ హాజరు



విశాఖపట్నం : సహజసిద్ధమైన ప్రకృతి అందాలతో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం గత రెండు మూడేళ్లుగా ఎదుర్కొంటున్న బీచ్ కోత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బీచ్ కోత నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించేందుకు అనువుగా అత్యంత సుందర నగరంగా తీర ప్రాంతాన్ని అభివృద్ధి పర్చేందుకు రూ. 390 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులను వెచ్చించేందుకు రంగం సిద్ధచేసింది. ఈ అభివృద్ధి పనుల అమలుకు కన్సల్టెన్సీలను ఎంపిక చేసింది. రూ. 150 కోట్లతో నెదర్లాండ్స్‌కు చెందిన డెల్‌రేట్స్ కన్సల్టెన్సీకి, రూ. 240 కోట్లతో అహ్మదాబాద్‌కు చెందిన ఐఎన్ఎస్ డిజైన్ స్టూడియోకు ప్రభుత్వం అప్పగించింది. ఈ పనుల పర్యవేక్షణకు విశాఖ పోర్టుకు సంబంధించి పోర్టు చైర్మన్ ఎం.టి. కృష్ణబాబును నియమించింది. ఈ కమిటీ తొలి సమావేశం మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, వుడా వీసీ పి. బసంత్ కుమార్, ప్రాజెక్ట్ మేనేజర్ జివిఎంసి ఎస్ఈ ఎం. వినయ్‌కుమార్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ సైంటిస్ట్ రమణ మూర్తి, అరుణ్, నెదర్లాండ్స్‌కు చెందిన డెల్‌టేర్స్ కన్సల్టెంట్స్ సీనియర్ అడ్వైజర్ అలెసియో గియార్డినో, అహ్మదాబాద్‌కు చెందిన ఐఎన్ఎస్ డిజైన్ స్టూడియో చీఫ్ ఆర్కిటెక్ట్ హర్ష గోయల్, ఏపీ డిజాస్టర్ రికవరీ ప్రాజెక్ట్ మేనేజర్ కృష్ణమూర్తి తదితరులు ఈ సమావేశంలో పాల్గొని డిపిఆర్‌లు తయారీ, అమలు విధానాలను సమగ్రంగా చర్చించారు. కన్సల్టెంట్స్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ ప్రాజెక్టులను వివరించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్న మార్పులు, పోర్టులు, విద్యుత్ పరిశ్రమల ప్రభావం బీచ్ కోతపై ఏమేరకు ఉందో సమగ్రంగా పరిశీలించాలన్నారు. విశాఖ, గంగవరం పోర్టులతో పాటు హిందూజా, ఎన్‌టిపిసి కూడా సముద్ర జలాలను ఎక్కువగా వినియోగించుకుంటున్నాయన్నారు. తీర ప్రాంత కోత విషయంలో వాటి ప్రభావం గురించి వివరించాలన్నారు. కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి వరకూ ఈ అభివృద్ధి పనులు చేపట్టేందుకు డిజైన్లు రూపొందించాల్సి ఉన్నప్పటికీ తొలుత రుషికొండ వరకూ మాత్రమే డిపిఆర్‌ను రూపొందించి అందజేయాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తీర ప్రాంత కోత నివారణకు చక్కని పరిష్కారం చూపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. తీర ప్రాంత అభివృద్ధికి సుమారు 30 కి.మి. మేర పటిష్టమైన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



## ఫలితాల జోరు.. నేడు కూడా లాభాలు

ముంబై : గుజరాత్ ఫలితాల జోరుతో నేడు కూడా స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. సెన్సెక్స్ 200 పాయింట్లకు పైగా 33,836.74 వద్ద ముగియగా... నిఫ్టీ 74 పాయింట్ల లాభంలో 10,463 వద్ద స్థిరపడింది. ఆల్‌టైమ్ హైకి నిఫ్టీ 30 పాయింట్లు తక్కువగా ముగియడం గమనార్హం. ఆటో స్టాక్స్, మిడ్‌క్యాప్స్ మద్దతుతో మార్కెట్లు స్ట్రాంగ్‌గా ముగిసినట్టు మార్కెట్ విశ్లేషకులు చెప్పారు. ఎన్ఎస్ఈలో అన్ని రంగాల షేర్లు లాభపడగా.. ఐటీ మాత్రమే నష్టాల్లో కొనసాగింది.

ఆటో షేర్లు మంచి లాభాలను పండించాయి. ఈ నేపథ్యంలో నేటి ట్రేడింగ్‌లో టాప్ గెయినర్లుగా మారుతీ సుజుకీ, హీరో మోటోకార్ప్‌లు ఉండగా.. ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు టాప్ లూజర్లుగా నమోదయ్యాయి.






## చరిత్రలో ఈ రోజు.. సచిన్ 50వ శతకం

టెస్టు మ్యాచ్‌లో ఓ శతకం సాధిస్తేనే.. ఈ తరం ఆటగాళ్లు గాల్లోకి పంచ్‌లిస్తూ ప్రపంచాన్ని జయించినంతగా సంబరాలు చేసుకుంటుంటారు. అలాంటిది ఓ క్రికెటర్ కెరీర్‌లో 50వ టెస్టు శతకాన్ని పూర్తి చేసుకుంటే..

ఆ క్షణంలో అతను ఎన్ని పంచ్‌లివ్వాలి..? ఎలా సంబరాలు చేసుకోవాలి..? కానీ.. ఆ భారత దిగ్గజ క్రికెటర్ మాత్రం వినయంగా హెల్మెట్ తీసి.. ఆకాశం వైపు చూస్తూ.. అభిమానులకి బ్యాట్‌తో అభివాదం చేశాడు. ఎందుకంటే..

సెంచరీలు ఆ బ్యాట్స్‌మెన్‌కి మంచినీళ్ల ప్రాయం. అతనే క్రికెట్ చరిత్రలో వంద శతకాలు (వన్డేల్లో 49, టెస్టుల్లో 51) బాదిన ఏకైక క్రికెటర్.. సచిన్ తెందుల్కర్. కెరీర్‌లో 50వ టెస్టు శతకాన్ని సచిన్ అందుకుని నేటికి సరిగ్గా ఏడేళ్లు.

2010, డిసెంబరు 19 దక్షిణాఫ్రికాతో సెంచూరియన్ వేదికగా జరిగిన టెస్టు మ్యాచ్‌లో సచిన్ (111 నాటౌట్: 241 బంతుల్లో 13x4, 1x6) అజేయ శతకం బాదాడు. ఈ మ్యాచ్ మొదట బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా 136 పరుగులకే కుప్పకూలిపోయింది. సచిన్ 36 పరుగులతో నిరాశపరిచాడు. అనంతరం దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌ని 620/4తో డిక్లేర్ చేసి భారత్‌కి సవాల్ విసరగా.. రెండో ఇన్నింగ్స్‌లో సచిన్ సెంచరీతో కదం తొక్కాడు. కానీ.. ధోనీ (90) మినహా మిగతా బ్యాట్స్‌మెన్ విఫలమవడంతో భారత్ చివరికి ఇన్నింగ్స్, 25 పరుగుల తేడాతో పరాజయం చవిచూసింది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# చంద్రన్న బీమాతో ఏంతో మేలు

## ఎమ్మెల్యే పల్లా



గాజువాక: తెదేపా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న చంద్రన్న భీమా పథకం ఎంతో మేలని, దీనిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గాజువాక తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కోరారు. మంగళవారం జీవీయంసీ జోన్-5 గాజువాక కార్యాలయంలో జోన్-5జెడ్సీ సోమన్నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చంద్రన్న భీమా బాండ్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు చూపుతో పేదల సంక్షేమం కోసం చంద్రన్న భీమా పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. చంద్రన్న భీమా చేసిన వ్యక్తులకు ఇది కొండంత అండఅని అన్నారు. ప్రమాద, సహజ మరణం సంబవించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు భీమా ద్వారా చేయూతనివ్వడం జరుగుతుందని తెలిపారు. గాజువాకలో సుమారు 73121 మంది చంద్రన్న భీమాలో చేరారని తెలిపారు.

చంద్రన్న భీమాను సద్వినియోగం చేసుకునేటట్లు అధికారులు చొరవ చూపాలని సూచించారు. అనంతరం అర్హులకు చంద్రన్న భీమా బాండ్సను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు గంధం శ్రీనివాసరావు, పప్పురాజారావు, కాకి గోవిందరావు, తెదేపా నాయకులు శ్రమశక్తి అవార్డు గ్రహీత నెల్లి సాధురావు, దొడ్డి రమణ, జీవీయంసీ అధికారులు, సిబ్బంది, తెదేపా కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న కానుకల్లో నాణ్యతాలోపం లేకుండా చూడాలి

## సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ లింగారెడ్డి



రావులపాలెంః ప్రభుత్వం అందించే సివిల్ సప్లయిద్వారా పంపిణీ చేసే క్రిస్మస్, సంక్రాంతి చంద్రన్న కానుకల్లో నాణ్యమైన సరుకులను రవాణా చేసుకోవాలని సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ లింగారెడ్డి అన్నారు. మంగళవారం పర్యటనలో భాగంగా రావులపాలెం మార్కెట్ యార్డులో గల సివిల్ సప్లై గోడౌన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భముగా ఎమ్.ఎల్.ఎస్.పాయింట్ అధికారిణి సరస్వతి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయబోయే చంద్రన్న మాల్స్‌ద్వారా డీలర్లకు లబ్ది చేకూరుతుందని, గతంలో ఉన్న డీలర్ల బకాయిలను త్వరితగతిన చెల్లించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. అద్దె గోడౌన్ కారణంగా సరుకు తూనికల నిమిత్తం వేబ్రిడ్జికి వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని హమాలీలు చైర్మన్ దృష్టికి తీసుకెళ్ళారు. ప్రజలకు అందించే చంద్రన్న కానుకల నాణ్యతను పరిశీలించారు. సివిల్ సప్లై గోడౌన్‌కు స్వంత బిల్డింగు లేని కారణంగా నిర్మాణానికి స్థల సేకరణ చేసినట్లయితే అధికారులతో మాట్లాడి గోడౌన్, వేబ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఇదే విషయమై తహశీల్దారు సిహెచ్ ఉదయభాస్కర్‌ను ప్రభుత్వ భూములు గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మేనేజరు విజయరాజు, ఏఎస్ఓ నిత్యానందం, ఎమ్ఎస్ఓ సుభాష్, ఆలమూరు, కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం మండలాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ యంపి స్వర్గీయ ద్రోణంరాజు సత్యన్నారాయణ జయంతి వేడుకలు



గాజువాక: పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 60వ వార్డు ఎల్.బీ.ఎస్.నగర్ సామాజిక భవనంలో కాంగ్రేస్‌పార్టీ ఆద్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ ద్రోణంరాజు సత్యన్నారాయణ 85వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ద్రోణంరాజు చిత్రపటానికి పూలమాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ద్రోణంరాజు సత్యన్నారాయణ భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.సి.సి కార్యదర్శులు గంట్యాడ గురుమూర్తి, డి.ఇ.వెంకటరరావు పాల్గొని మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఎంతో మందికి రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన మహావ్యక్తి ద్రోణంరాజు సత్యన్నారాయణ అని కొనియాడారు. ఢీల్లీలో విశాఖకు మంచి పేరు రావడానికి ముఖ్యకారణం ద్రోణంరాజు సత్యన్నారాయణేనని అన్నారు. ఇప్పటికీ ఉన్నత స్థానంలో ఉన్న ఎంతో మంది రాజకీయనాయకులకు ఆయన నేర్పిన పాఠాలేనని తెలిపారు. రాజ్యసభ సభ్యులుగా ఎమ్మెల్యేగా ఆయన అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అడుగు జాడలలో ప్రతీ ఒక్కరూ నడవాలని, కాంగ్రేస్‌పార్టీకి పూర్వ వైభవం తేవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ నాయకులు శ్రీనివాసరావు, దొమ్మేటిరమణారావు, యం.స్వర్ణ, సత్యవతి, సూరిబాబు, లత త్రినాధరావు, పాత్రుడు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసానికి జీవన నైపుణ్యాలు ఎంతో అవసరం

సింథియా: సమస్యల పరిష్కారానికి, వ్యక్తిత్వ వికాసానికి జీవన నైపుణ్యాలు ఎంతో అవసరమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో మంగళవారం ఇంటర్ మీడియట్ విద్యార్థులకు 'జీవన నైపుణ్యాలు' అనే అంశంపై యూనిషప్ సౌజన్యంతో అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ స్వీయ అవగాహన, ఆత్మగౌరవం, నిర్ణయాలు తీసుకునే శక్తి, ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే నేర్పు యువతకు వస్తే వారి జీవితాలు ఎంతో వికసిస్తాయని అన్నారు. 5రోజుల పాటు నిర్వహించే ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ మాస్టర్ ట్రైనర్స్ ఎ. ఆదిలక్ష్మి, వై.జస్సీ ప్రేమకుమారి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కౌమార సమస్యలపై అవగాహన........ సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ఆద్వర్యంలో కౌమార సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పీర్ లీడర్స్ లావణ్య, అమృత, సాయిప్రత్యూష, అరుణ, మాధురి, జూనియర్ విధ్యార్థునులకు బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కౌమారదశలోని శారీరక,




మానసిక, సమస్యలు, లింగ వివక్షత తదితర అంశాలపై అవగాహన కల్గించారు. భాగ్యలక్ష్మి , అనసూయదేవి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విధ్యార్థులు పాల్గొన్నారు.

# హిందూ ముస్లింలు ఐక్యతకు ప్రతిరూపాలు



రావులపాలెంః రచయిత చరిత్రకారుడు నశీర్ అహ్మద్ రచించిన పండిత రాం ప్రసాద్ బిస్మిల్ అష్పాఖుల్లా ఖాన్ లు హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతిరూపాలని ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషను వద్ద షేక్ అజహర్ ఆద్వర్యంలో జరిగిన హింది ఇంగ్లిష్ ఉర్దూ భాషలో పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎస్సై మాట్లాడుతూ ఇద్దరు ప్రాణ స్నేహితులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ మధ్య ఎలాంటి మత బేధాలు లేవని, కేవలం మన దేశం దేశం సుభిక్షంగా ఉండాలంటే బ్రిటిష్ పాలన నుండి దేశాన్ని విముక్తి చేసి స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేలా చేయాలన్న ధృఢ సంకల్పంతో దేశం కోసం అనేక త్యాగాలు చేసి చరిత్రలో హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతిరూపాలుగా నిలిచి 1927 డిశంబరు 19న బ్రిటిష్ ప్రభుత్వం విధించిన ఉరిశిక్ష ఉరితాడును పూల హారంగా ధరించి దేశం కోసం ప్రాణత్యాగాన్ని చేసిన పండిత రాం ప్రసాద్ బిస్మిల్ అష్పాఖుల్లా ఖాన్ ఆదర్శప్రాయులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి, మేడపాటి సూరారెడ్డి, కొవ్వూరి సుధాకరరెడ్డి, మహ్మద్‌ఖాన్, బాబ్జాన్, కరీముహిద్దీన్, సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు సంవత్సరాంతపు సమీక్షా సమావేశం






విశాఖపట్నం : జిల్లా పోలీసు సంవత్సరాంతపు సమీక్షా సమావేశం మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్‌శర్మ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విశాఖ రేంజ్ డిఐజి సిహెచ్.శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సమావేశానికి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, సోషల్ వెల్ఫేర్, ఆర్‌టిఎ విభాగం, న్యాయ విభాగం, విమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ఫోరెన్సిక్, ఆంధ్రా మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్స్ ఇతర డిపార్టుమెంట్‌ల ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌శర్మ అందరికి ఆహ్వానం పలుకుతూ ప్రస్తుతం జిల్లా యంత్రాంగం సమిష్టి సహకారంతో జిల్లాలో టెక్నాలజీ ఉపయోగించి రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించగలిగామని, గంజాయి కట్టడిలో భాగంగా గంజాయి తోటల ధ్వంసం, రవాణాపై ప్రత్యేక డ్రైవ్ చేయడం, దొంగతనాల నివారణకు ఎల్‌హెచ్‌ఎంఎస్, ఈ బీట్ సిస్టమ్ ప్రారంభించడం ద్వారా అనుకున్న విజయాలు సాధించామని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఐజి సిహెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ నేరాలను తగ్గించడంలో, కేసుల సత్వర పురోభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల సలహాలు, సమాచారం ఇచ్చి పుచ్చుకోవడం వలన ఎంతో ఉపయోగం పొందామని అన్నారు.

జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఎస్.దామోదరావు మాట్లాడుతూ భార్య, భర్తల కుటుంబ తగాదాలలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా భార్యభర్తలు కలిసి వుండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.


డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమన్వయంతో పనిచేయడం వలన జిల్లాలో రోడ్డు ప్రమాదాలలో మరణాలను తగ్గించడంలో విశాఖజిల్లా రాష్ట్రంలో ప్రధమస్థానంలో వుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి, డిఐజీలతో పాటు ఐశ్వర్యరస్తోగి, ఎం.మహేంద్ర, అసిల్ పులిపాటి, కె.వి.రమణ, వై.వి.రమణ, సిహెచ్.వివేకానంద, ఎల్.మోహనరావు, టి.సీతారామ్, పివివి.నరసింహారావు, సిహెచ్.ధనుంజయనాయుడు, జి.ప్రేమ కుమార్, జిల్లాలో పనిచేస్తున్న అధికారులు పాల్గొన్నారు. ఈ సంవత్సరాంతపు సమీక్షా సమావేశం సందర్భంగా విశాఖజిల్లా ఫైరింగ్ రేంజ్‌లో జిల్లాలో పనిచేస్తున్న అధికారులందరూ ఫైరింగ్ ప్రాక్టీసులో పాల్గొన్నారు





# పొలం పిలుస్తోంది



రావులపాలెంః నారుమళ్ళు వేసుకునే ప్రతి రైతు గ్రేడింగ్ చేసిన ధాన్యాన్ని నారుమళ్ళుగా వేసుకోవాలని వ్యవసాయ శాఖాధికారి బి. మీన అన్నారు. మంగళవారం మండల పరిధి లక్ష్మీపోలవరం, రావులపాడు గ్రామాల పర్యటనలో భాగంగా ప్రతి రైతు నారుమళ్ళు వేసుకునే ముందు విత్తన శుద్ధి చేసి జల్లినట్లయితే ఏపుగా పెరుగుతాయని, సకాలంలో వరినాట్లు వేసుకోడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ నానిబాబు, ఎమ్‌పిఈఓలు గోవిందు, నందిని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ప్రధాన ప్రపంచ మహా శక్తి

వాషింగ్టన్ : భారతదేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకోవాలని అమెరికా గట్టిగా నిర్ణయించింది. భారతదేశం ప్రధాన ప్రపంచ మహాశక్తి అని అభివర్ణించింది. అమెరికా నూతన జాతీయ భద్రతా వ్యూహాన్ని ఆవిష్కరించింది. భారతదేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేసుకోవాలని, హిందూ మహా సముద్రం భద్రత, సరిహద్దు ప్రాంతంలో భారత్ కీలక పాత్ర పోషించేందుకు మద్దతివ్వాలని నిర్ణయించింది.

దక్షిణాసియా ప్రాంతంలో చైనా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో భారత్‌కు మద్దతివ్వడం వల్ల ఈ ప్రాంతంలోని దేశాల సార్వభౌమత్వం కొనసాగడానికి దోహద పడుతుందని పేర్కొంది. భారతదేశం ప్రధాన ప్రపంచ మహాశక్తిగా, బలమైన వ్యూహాత్మక, రక్షణ భాగస్వామిగా ఆవిర్భవించడాన్ని స్వాగతిస్తున్నట్లు అమెరికా పేర్కొంది.